# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 6 నవంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08


## సుద్దముక్కపై నాగదేవత ప్రతిమ



**కోదాడ,నవంబర్ 5 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు నరేశ్ చారి మంగళవారం నాగుల చవితి సందర్భంగా అంగుళం సుద్దముక్కపై నాగదేవత ప్రతిమను చెక్కి తన భక్తిని చాటుకున్నాడు. చారి గతంలో సూక్ష్మ వస్తువులు బియ్యపు, పప్పు గింజలపై జాతీయ నాయకుల దేవుళ్ళ ప్రతిమలు చెక్కాడు. సూక్ష్మ వస్తువులపై అద్భుత కళాఖండాలు సృష్టిస్తున్న సూక్ష్మ కళాకారుడు నరేశ్ చారి ని పలువురు అభినందించారు.


## నేటి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** నేటి నుంచి జరిగే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జిల్లా ప్రజలందరూ పాల్గొని సరైన సమాచారం అందించి సహకరించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఒక ప్రకటనలో కోరారు. సర్వే మొత్తం (2) దశలలో నిర్వహించడం జరుగుతుందని, మొదటి దశ ఈ నెల 6 ఇంటింటి సర్వే చేసి కుటుంబ జాబితా షెడ్యులు ద్వారా మొత్తం కుటుంబాల జాబితాను రూపొందించడం జరుగుతుందన్నారు. రెండవ దశ సర్వేచేసి ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారని తెలిపారు. సర్వే గురించి విస్తృత ప్రచారం చేయడం జరిగిందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఈ సర్వేలో భాగస్వామ్యులై ఖచ్చితమైన సమాచారం అందించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## నేడు ఎపికేబినేట్ భేటీ : పలు కీలక అంశాలపైచర్చ



**అమరావతి,నవంబర్5 (నినాదం):**అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో కేటినేట్ కీలక భేటీ బుధవారం జరుగనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 1982 బిల్లు ప్రతిపాదనపై మంత్రి వర్గం చర్చించనుంది. భూసేకరణ చట్టంలోని కొన్ని నిబంధనల కారణంగా భూ ఆక్రమణల్లో కేసుల నమోదుకు ఇబ్బందులు వస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వైకాపా ప్రభుత్వ హయాంలో లక్షల ఎకరాలు అన్యాక్రాంతం అయినట్టు కూటమి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి అందుతున్న ఫిర్యాదుల్లో 80 శాతం భూ ఆక్రమణలపైనే ఉన్నాయి. ప్రస్తుత చట్టంతో అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు ఇబ్బందులు ఉన్నాయని.. దీని స్థానంలో కొత్త చట్టం తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే భూసేకరణ చట్టం 1982ను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్తగా ల్యాండ్ గ్రాబింగ్ ప్రోహిబిషన్ బిల్లు 2024ను తీసుకువచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై మంత్రివర్గంలో చర్చించి ఆమోదం తెలిపే అవకాశం ఉంది. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించే అంశం కేబినెట్ భేటీలో చర్చకు రానుంది. వైకాపా హయాంలోని నామినేటెడ్ పదవుల కేటాయింపు చట్టం 2019ని రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి అనుబంధంగా ఇచ్చిన జీవో 77ను రద్దు చేస్తూ మంత్రివర్గంలో నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. 2017లో చేసిన స్మార్ట్ పల్స్ సర్వే నివేదికను నామినేటెడ్ పోస్టుల నియామకానికి ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. కొత్త క్రీడా విధానం, డ్రోన్, సెమీకండక్టర్, డేటా సెంటర్ పాలసీల రూపకల్పనపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంపు, ఒలింపిక్స్ క్రీడల్లో బంగారు పతకం సాధించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాన్ని రూ.7 కోట్లకు పెంపు అంశాలపై కేబినెట్‌లో చర్చించనున్నట్లు తెలుస్తోంది.

## చంద్రబాబుతో మందకృష్ణ మాదిగ భేటీ

- **ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తిచేయాలని వినతి**
- **దళిత హెూంమంత్రిని పవన్ అవమానించారని విమర్శ**



**అమరావతి, నవంబర్5 (నినాదం):**ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబును మంగళవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం విరీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు 32 అంశాలపై చంద్రబాబుకు వినతిపత్రం ఇచ్చామన్నారు. వర్గీకరణ సహా వివిధ అంశాలపై గంటపాటు చర్చించామన్నారు. కూటమి గెలుపులో మా భాగస్వామ్యం ఉందని గుర్తించాలి. తెదేపా, జనసేన, భాజపాతో కలిసి నాలుగో స్తంభంగా మేం పని చేశాం. మాదిగలకు అన్ని చోట్లా భాగస్వామ్యం కల్పించాలనేదే మా లక్ష్యం' అని మందకృష్ణ తెలిపారు. పవన్ కల్యాణ్ దళిత బిడ్డ అయిన హెూంమంత్రి వంగలపూడి అనితను అవమానించారని మండిపడ్డారు. ఏదైనా అంశం ఉంటే కేబినెట్‌లో చర్చించుకోవాలన్నారు. వంగలపూడి అనితపై అలా మాట్లాడటం దురదృష్టకరమన్నారు. అభిప్రాయం ఎలా ఉన్నా పబ్లిక్‌లో మాట్లాడటం సరి కాదన్నారు. హెూంశాఖకు సంబందించిన అభ్యంతరాలు ఉంటే.. కేబినెట్‌లో చర్చించుకోవడమే ముఖ్యమన్నారు. ఇలా ప్రజల ముందు పెట్టి దళిత బిడ్డ అయిన వంగలపూడి అనితను అవమానించడం సరి కాదని మందకృష్ణ అన్నారు. ఈ విషయాన్ని తాము మనసులో పెట్టుకుంటామన్నారు. పవన్ కల్యాణ్ మాదిగలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల సమయంలో సామాజిక న్యాయం గురించి పవన్ మాట్లాడారని..అయితే ఆయన పార్టీ తరపున పోటీ చేసేందుకు అవకాశం వచ్చిన మూడు స్థానాల్లో ఒక్క చోట కూడా మాదిగ వర్గానికి చెందిన నేతకు అవకాశం ఇవ్వలేదన్నారు.గోదావరి జిల్లాల్‌ల్లో రెండుచోట్ల పోటీకి అవకాశం వస్తే ఒకే వర్గానికి ఇచ్చారని మరి రాయలసీమలో రైల్వే కోడూరులో అయినా మాదిగవర్గానికి అవకాశం ఇవ్వాల్సి ఉందని కానీ పవన్ కల్యాణ్ అక్కడ కూడా మాల వర్గానికి చెందిన వారికే ఇచ్చారన్నారు. అక్కడ మాదిగలు గెలిచి మంత్రులు కూడా అయ్యారని గుర్తు చేశారు. జనసేన పాటించే సామాజిక న్యాయం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు.అందర్నీ సమానంగా చూడాలన్నారు. జనసేన తరపున ముగ్గురు మంత్రులు అయ్యారని అందులో రెండు సామాజికవర్గాలకు చెందిన వారే ఉన్నారన్నారు. రెండు పదవులు ఇతరులకు పోయినా ఒక్క పదవిని అయిన బడుగు బలహీనవర్గాలకు ఇవ్వాలి కదా అని ప్రశ్నించారు. జనసేన పార్టీ అన్ని వర్గాలను ఆదరిస్తేనే గెలిచిందని గుర్తు చేసుకున్నారు. ఒక ఎస్సీ,ఎస్టీ లేదా బీసీకి ఇవ్వొచ్చు కదా అని ప్రశ్నించారు. పవన్ వెనుక కష్టనష్టాల్లో ఉన్న బలహీనవర్గాల వారికి అవకాశం కల్పించాల్సి ఉందన్నారు. మందకృష్ణ వ్యాఖ్యలు వైరల్ గా మారుతున్నాయి.

## సాగునీటి రంగం బలోపేతం చేసిన కేసీఆర్

- **భూముల ధరలపెరుగుదలకు అదే కారణం**
- **రియల్టర్స్ ఫోరమ్‌లో బిఆర్ఎస్ నేత కెటిఆర్**



**హైదరాబాద్, నవంబర్5 (నినాదం):** ఉమ్మడి ఏపీలో రైతులకు మేలు చేయాలని పాలకులు ఆలోచించ లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రత్యేక తెలంగాణలో కెసిఆర్ రైతుల బాగు గురించి ఆలోచించి సాగునీటి రంగానికి ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. దీంతో భూముల ధరలు కూడా పెరిగాయని అన్నారు. తన తాతకు 400 ఎకరాల ఆస్తి ఉండేదని.. అయితే అన్ని ఎకరాలు ఉన్నప్పటికీ నీళ్లు లేకపోవడంతో అవి నిరుపయోగంగా, విలువ లేకుండా ఉండేవన్నారు. నగరంలోని శ్రీనగర్ కాలనీలో నిర్వహించిన తెలంగాణ రియల్టర్స్ ఫోరమ్ సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఎన్నికల ముందు మార్పు కోసం అని కాంగ్రెస్ నేతలు ఊదరగొట్టారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు పెట్టుబడులు రావని భయపెట్టారు. ప్రత్యేక తెలంగాణ వచ్చినప్పుడు 2 రోజులు పవర్ హాలీడే ఉండేది. 2014కు ముందు రాష్ట్రంలో భూముల ధరలు చాలా తక్కువగా ఉండేవి. భారాస అధినేత కేసీఆర్ కృషి వల్లే భూముల ధరలు పెరిగాయి. సాగునీరు లేకపోతే వ్యవసాయం చేయడం సాధ్యం కాదు. అదే జరిగితే సంపద సృష్టించడం అసాధ్యం. కేసీఆర్ పాలనలో 24 గంటల విద్యుత్, అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాం. తెలంగాణలో సంపద పెరిగింది. సాగునీటి సదుపాయాలు మెరుగయ్యాయి. తొమ్మిదిన్నరేళ్ల భారాస పాలన తర్వాత తెలంగాణలో వచ్చిన మార్పులు, చేసిన అభివృద్ధి ఏంటనేది తెలంగాణ ప్రజలందరికీ తెలుసని కేటీఆర్ అన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి



కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగగా జరుపుకుంటారు. నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోసి పూజలను చేస్తారు. తెలుగు రాష్ట్రాల్లో నాగుల చవితి వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ప్రకృతి మానవ మనుగడకు జీవనాధారమైనది. కనుక చెట్లును, పుట్టను, రాయిని, నదులను, పశు పక్ష్యాదుల సహా సమస్త ప్రాణికోటిని దైవస్వరూపంగా భావించి పూజిస్తారు. అందులో భాగంగానే నాగుపామును నాగరాజుగా, నాగదేవతగా పూజిస్తారు.

వివరాలు6లో

# బీసీ యువకులు ఎలక్షన్‌లో పోటీకి సిద్ధంగా ఉండాలి

- బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు



**మల్లాపూర్, నవంబర్ 05 (నినాదం న్యూస్) :** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జనరల్ సెక్రటరీ బోయిని హన్మాండ్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో స్థానిక ఎలక్షన్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారు. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన సర్వే రేపటి నుండి నిర్వహిస్తున్నందున బీసీలకు రిజర్వేషన్లలో న్యాయ పరమైన సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక కమిషన్ ను నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్, జగిత్యాల జిల్లా బీసీ సంఘాల పక్షాన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థలలో 42 రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ అమలు చేసి తీరుతుంధని అన్నారు. సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, కౌన్సిలర్లుగా పోటీ చేసి ప్రజాప్రతినిధులుగా ప్రజలకు సేవ చేయడానికి కంకణబద్ధులై ప్రజాసేవలో ఇప్పటి నుండి ప్రజల మధ్యలో ఉండగలరని తెలిపారు.

# విశారదన్ మహారాజ్ మాభూమి - పాదయాత్ర

- మండల కన్వీనర్ బొంకూరి రాజు



**ఎల్కతుర్తి/భీమదేవరపల్లి నవంబర్ 5 (నినాదం న్యూస్) :** తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యస్థాపనకై ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ విశారదన్ మహరాజ్ 15 వేల కిలోమీటర్ల మా భూమి పాదయాత్ర చేయబోతున్నట్టు ప్రకటించడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని ఎల్కతుర్తి మండల కన్వీనర్ బొంకూరి రాజు అన్నారు. మంగళవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ.తెలంగాణ ప్రజలకు ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు అనే ఐదు గ్యారంటీలు సాధించడానికి అణగారిన వర్గ ప్రజల్ని నిత్య చైతన్యంలో ఉంచడానికి పీడిత వర్గాలకు రాజ్యాధికార రహదారి వేయడానికి సబ్బండ వర్గ ప్రజల సమస్యల పరిష్కార పోరాటానికి మళ్ళీ మరో మహా పాదయాత్ర మార్గాన్ని ఎంచుకున్న డాక్టర్ విశారదన్ మహరాజ్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. జనవరి 5న అదిలాబాద్ జిల్లాలో మొదలై హైదారాబాద్ లో ముగుస్తుందనిఅన్నారు. తెలంగాణ భూమిపై గ్రామ గ్రామాన ప్రజల్ని నిత్య చైతన్యం కల్పిస్తూ ప్రభుత్వంపై ప్రజాస్వామ్య యుద్ధం చేస్తూ అణగారిన ప్రజల అభిమానం కోసం గౌరవం కోసం అధికారం కోసం వారి కన్నీటి నిర్మూలన కోసం జరుగుతున్న ఈ మహా కాలినడకను తెలంగాణ ప్రజలందరూ విజయవంతం చేయాలని డాక్టర్ విశారదన్ మహారాజ్ చేస్తున్న 15వేల కిలోమీటర్ల మాభూమి పాదయాత్ర ద్వారా పీడిత వర్గాల దుఃఖ విముక్తికి పరిష్కార మార్గం ఏర్పడుతుందని అన్నారు.

# డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి

- కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, నవంబర్5 (నినాదం న్యూస్) :** మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. మంగళవారం మచ్చ బొల్లారం డివిజన్లోని జిఎంఆర్ కాలనీ లో పార్కు అభివృద్ధికి 13 లక్షల వ్యయంతో కూడిన పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్. మొదటగా బోర్వెల్ కు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. పార్కు లో అన్ని వసతులతో కూడిన పనులను సత్వరమే పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ప్రెసిడెంట్ రమేష్ ,గురునాథ్, రమేష్ రావు ,నరేందర్ రెడ్డి, బబ్లు, రామ్నాథ్ ,జనార్ధన్, రావత్, రమేష్ జాంగ్ర, పాండు రంగారెడ్డి ,చంద్రకళ ,నరసమ్మ, మచ్చ బొల్లారం నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, ఆనంద్ ,ఆర్టికల్చర్ అధికారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పురాతన భవనాలు సర్పాలకు నిలయాలు

**అల్వాల్, నవంబర5 (నినాదం న్యూస్) :** పాత భవనాలు సర్పాలకు నిలయాలుగా మారుతున్నాయి. అల్వాల్ ప్రాంతాల ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. తాజాగా భారతి నగర్ కాలనీలో ఎన్నో ఏళ్లుగా అతిపురాతన భవనం ఉంది హౌస్ నెంబర్ 1-10-155/2 పక్కనగల పురాతన భవనం గత ఎన్నో ఏళ్లుగా వృధాగా ఉండడంతో చెట్లు పొదలు ఉండడంతో పాములకు నిలయంగా మారుతున్నాయి. గత సంవత్సరం వర్షాకాలంలో పురాతన ఇంటి నుండి పాములు రావడంతో పరిసర ప్రాంతాల పక్కన గల ఇంటిలో పూజ గదిలో పాము ప్రవేశించడం జరిగింది. యువకులు ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. వీధుల్లో సర్పాలు సైర విహారం చేస్తున్నాయి మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కావడం లేదని కాలినినవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం బిల్డింగ్ పైన పెద్ద పాము కనిపించడంతో చుట్టుపక్కన ప్రాంతాల యువకులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. గత సంవత్సరం పక్కన ఇంటిలో ఏకంగా పూజ గదిలో రావడంతో భయభ్రాంతులకు గురి అవగాహనారు. గతంలో పాము బంధించి వార్డు ఆఫీసులో అధికారుల దృష్టికి తెచ్చిన సమస్య పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలోకి సర్పాలు ప్రవేశించి



ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఖాళీ స్థలాలలో చెట్లు పదులుగా ఉండడంతో సర్పాలకు నిలయాలుగా మారుతున్నాయి. పక్కన చెరువు ఉండడంతో అక్కడి వచ్చి పాత భవనం లో స్థావరం ఏర్పాటు చేసుకుంటున్నాయి. అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని కాలనీ సంక్షేమ వారు తెలిపారు. పాత ఇంట్లో లో పొదలు చెట్లు పాములకు నిలయాలుగా మారుతున్నాయి. జిహెచ్ఎంసి కార్యాలయంలో ప్రత్యేక విభాగం అంటూ లేదు. ఎన్నో ఏళ్లుగా ఖాళీగా పడి ఉంటున్న స్థల ము యజమాని అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఆయా స్థలాలలో పొదలు పెరికి సమస్య గా మారుతుంది. ఇలాంటి స్థలాలను యజమానులను గుర్తించి అపరాధ రుసుము వసూలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి స్థలము చుట్టుపక్కల వాళ్లకు ఇబ్బందిగా మారుతుంది. ఇట్టి స్థలంలో చెట్లు పొదలు పాములకు స్థావరంగా మారుతున్నాయి. మున్సిపల్ సిబ్బందికి తెలిపిన ఫలితం లేకుండా పోతుంది. జెసిబి సహాయంతో ఇలాంటి పొదలను తొలగించి పాములు నివాసం ఉండే రంధ్రాలను మూసివేసే అవకాశం ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు

# సమస్యల పరిష్కారానికి పెన్షనర్ల ధర్నా







**భీమదేవరపల్లి నవంబర్ 5 (నినాదం న్యూస్) :** పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఎన్ని విజ్ఞప్తులు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, పోరాటమే శరణ్యం అంటూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి ఎస్ టి ఓ కార్యాలయం ముందు సోమవారం నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ గిరి వీరన్న అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సమస్యల పరిష్కారం కోసం దశలవారీ పోరాట కార్యక్రమానికి రాష్ట్ర సంఘం పిలుపునిచ్చిందని మొదటి దశలో ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఎస్టీవో కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు, రెండో దశలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమాలు చేసి జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి మెమొరాండం సమర్పించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. పెన్షనర్లకు సంబంధించిన 15 డిమాండ్లతో పోరాట కార్యక్రమం నోటీసును ప్రభుత్వానికి రాష్ట్ర సంఘం సమర్పించిందని పెండింగ్ లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.జిల్లా బాధ్యులు పరికిపండ్ల వేణు మాట్లాడుతూ బకాయి ఉన్న డి ఆర్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెరుగైన ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని, 20 ఏండ్ల సర్వీసుకు పూర్తి పెన్షన్ చెల్లించాలని, రూ.398 వేతనంతో పనిచేసిన సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, వేతన సవరణ కమిషన్ నివేదికను తెప్పించుకుని అమలు ప్రక్రియ మొదలు పెట్టాలని సూచించారు.ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా,మండల బాధ్యులు సదానందం, టీవీఎస్ రెడ్డి, దేవరాజం, శ్యాంసుందర్ రెడ్డి, రామచంద్రం, రాజేంద్రము, వెంకట్రామ్ నరసయ్య, సత్యనారాయణ, రాజేశం, చేరాలు, లింగమూర్తి, కొమురయ్య, సిహెచ్ చేరాలు, ఎం రామస్వామి, వెంకటస్వామి, రామయ్య, ఎండి అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# నాగులమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు





**కాటారం నవంబర్ 05 నినాదం న్యూస్ :** నాగుల చవితిని పురస్కరించుకొని మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం నాగులమ్మ ఆలయానికి భక్తులు పోటెత్తారు. మంథని నియోజకవర్గం లోని వివిధ మండలాల నుంచి వేలాదిగా భక్తులు తరలి రావడంతో ఆలయ ఆవరణ కిక్కిరిసిపోయింది. నాగులమ్మను దర్శించుకున్న భక్తులు మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణలోని పుట్టల వద్ద పాలు పోసి భక్తి తత్పరతను చాటుకున్నారు. వేకువజాము నుంచి మధ్యాహ్నా 3 గంటల వరకు నాగులమ్మ ఆలయం భక్తులతో సందడిగా మారింది.

## నాగుల చవితి ప్రత్యేక పూజలు



**అల్వాల్, నవంబర్5 (నినాదం న్యూస్) :** కార్తీక మాసంలో వచ్చేనాగుల చవితి పురస్కరించుకొని భక్తులు నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలలో పాలు పోసి భక్తితో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవి ప్రకాష్ యాదవ్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఈవియం గోదాంలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**జగిత్యాల, నవంబర్ 05(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మంగళవారం కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు లో ఏర్పాటు చేసిన ఈవియం గోదాంలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బి. ఎస్ లత తో కలిసి తనిఖీ చేశారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ మధుసూదన్, జగిత్యాల తహశీల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదువు చెప్పే సార్.. పీకల దాకా తాగిండు చూడు

- మద్యానికి బానిసైన ఉపాధ్యాయుడు
- ప్రతిరోజు ఇదే తంతు అంటూ విద్యార్థుల ఆవేదన
- స్పందించిన జిల్లా విద్యా శాఖ అధికారి
- పూర్తిస్థాయిలో విచారణ అనంతరం ఉపాధ్యాయుడు సస్పెండ్






**కోదాడ(మోతే), నవంబర్ 5:** ఉపాధ్యాయుడు అంటే పదిమందికి మార్గదర్శం. వారు చెప్పే విద్యాబుద్ధులు విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయి. అలా అనేకమంది విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్ది ఉన్నత స్థానాలలో నిలబెట్టారు. కానీ కొన్ని చోట్ల ఉపాధ్యాయులు చేస్తున్న పని వల్ల విద్యావ్యవస్థకు మాయని మచ్చగా కనిపిస్తుంది. విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఓ ఉపాధ్యాయుడు మద్యానికి బానిసైవిద్య వ్యవస్థకు చెడ్డ పేరు తెస్తున్న ఘటన సూర్యాపేట జిల్లా మోతె మండలం రామాపురం తండాలో చోటుచేసుకుంది. రామాపురం తండాలో ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా గత మూడేళ్ళుగా పనిచేస్తున్నాడు. ఈ ఉపాధ్యాయుడికి మద్యం లేనిదే పూట గడవదు. ప్రతిరోజు పాఠశాలలో మద్యం, ధూమపానం తాగాల్సిందే. నిత్యం పుష్టిగా తాగి తరగతి గదిలోనే పడుకోవడం ఆనావతిల మారింది. విద్యార్థులకు ప్రతిరోజు దినదిన గండంలా మారిన ఉపేందర్ను సస్పెండ్ చేయాలని గ్రామస్థులు, విద్యార్థులు ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించకున్నారు.

**ఉపాధ్యాయుని సస్పెండ్ చేసిన జిల్లా విద్యాధికారి..**

మంగళవారం వివిధ న్యూస్ ఛానల్ లో, నినాదం డిజిటల్ మీడియా వేదిక గా ఉపాధ్యాయుడు తీరుపై వార్తలు ప్రచురితమయ్యాయి. ఇదే విషయమై జిల్లా విద్యాధికారి స్పందించి పూర్తిస్థాయిలో విచారణ అనంతరం సదరు ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేశారు.

# ప్రమాదకరంగా సెల్ టవర్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

- ఇండ్ల మధ్యలో నుంచి తొలగించాలని గ్రామస్థుల ఆందోళన
- సోమవారం విద్యుత్ షాక్ తగిలి గాయపడిన బాలుడు
- పెద్దనందిగామ గ్రామంలో ఘటన





**కొడంగల్ నినాదం :** ఇంటిముంగిట ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు తగిలి ఓబాలుడు గాయపడిన ఘటన కొడంగల్ మండలంలోని పెద్దనందిగామ గ్రామంలో చోటుచేసుకుంది.గాయపడిన బాలుడిని చికిత్స కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రి కి తీసుకెళ్ళారు. వివరాల్లోకి వెళితే కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని పెద్దనందిగామ గ్రామంలో ఇండ్ల మధ్యలో సెల్ టవర్, దానికి విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ని గత 18 ఏళ్ళ క్రితం ఏర్పాటు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇండ్ల మధ్యలో ఉండడంతో పక్కనే నివాసం ఉంటున్న బుడగ జంగం బసప్ప కుమారుడు మహేష్ (12) ఆడుకుంటూ ఉండగా ఒక్కసారిగా విద్యుత్ తీగలకు తగలడంతో శరీరానికి గాయాలయ్యాయి. అదృష్టావశాత్తు ప్రాణాలతో బయటపడడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. చికిత్స కోసం హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్ళారు. గతంలో కూడా అదే కుటుంబానికి చెందిన మూడు మేకలు విద్యుత్ షాక్ తో మృతిచెందినట్లు వారు తెలిపారు.

**నిర్లక్షమా ప్రాణాలతో చెలగాటమా**
**- గ్రామస్థుల ఆందోళన**

సెల్ టవర్ దానికి విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ, ఇండ్ల మధ్యలో ఉండడం సరికాదని, తప్పనిసరిగా తొలగించాల్సిందేననీ గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. అంతకు ముందే గాయపడిన మహేష్ కుటుంబ సభ్యులు పోలీసు స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై జి.వి సత్యనారాయణ, ఏఎస్సై శివరాములు గౌడ్, తమ సిబ్బంది,విద్యుత్ ఏఈ ప్రవీణ్ కుమార్ తో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు.సెల్ టవర్ నిర్వాహకులు అందుబాటులో కి,రాకపోవడంతో,ప్రమాదకరంగా ఉందని భావించి, ఇండ్ల మధ్యలో ఉండడం సరికాదని వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేయాలని అక్కడే ఉన్న విద్యుత్ ఏఈ ప్రవీణ్ కు సూచించారు. ఇక్కడితో గ్రామస్థులు తాత్కాలిక ఉపశమనం పొందారు. ఎప్పటికైనా ఈ సెల్ టవర్ ప్రాణాలకు ముప్పు ఉందని, తప్పకుండా దీనిని తొలగించాల్సిందేననీ గ్రామస్తులు ఎస్సై కి విన్నవించారు. సెల్ టవర్ నిర్వాహకులను గుర్తించి తమ అధీనంలోకి తీసుకుని సమస్య సద్దుమనిగేందుకు కృషి చేస్తానని ఎస్సై అన్నారు.

**కడ అధికారికి విన్నవించినా కదలిక లేదు**

ఇండ్ల మధ్యలో ఉన్న సెల్ టవర్ వల్ల తమకు రేడియేషన్ సమస్యలు తలెత్తుతున్నాయనీ, అభద్రత గా ట్రాన్స్ఫార్మర్ నెలకొల్పారనీ, ప్రాణాపాయం ఉందని కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (కడ) అధికారి కార్యాలయంలో ఫిబ్రవరి నెల 26 వ తేదీన వినతిపత్రం అందజేసినప్పటికీ తొలగించడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. సెల్ టవర్ కోసం స్థలాన్ని లీజుకు ఇచ్చిన యజమాని ఇండ్ల మధ్యలో నుంచి తొలగించి, తన స్వంత వ్యవసాయ పొలం లో ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ షాక్ తగిలి గాయపడిన బాలుడిని చూసైనా ఇప్పటికైనా సెల్ టవర్ ఇక్కడి నుంచి తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఇంటిముంగిట ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో వర్షాకాలంలో భయం భయంగా గడిపామనీ, వర్షాలు కురుసేటప్పుడు ఒక్కోసారి పొగలు, నిప్పు కనికలు పడుతుంటాయనీ, ప్రాణాలు బిగపట్టుకొని జీవిస్తున్నామనీ సమీప కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం చేయవద్దు

- కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు పంపించాలే
- కేంద్రాల్లో రైతులకు వసతులు కల్పించాలి
- రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ టీ. వినయ్ క్రిష్ణారెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో(నినాదం):** కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం కొనుగోలులో ఆలస్యం చేయవద్దని, సరైన తేమశాతం వస్తే వెంటనే కాంటాలు వేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ టీ. వినయ్ క్రిష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఖరీఫ్ ములుగు జిల్లాలోని చాల్వాయి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేయవలసిన త్రాగు నీరు, టాయిలెట్లు, ఇతర సదుపాయాలపై ఆరా తీశారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు, డబ్బుల చెల్లింపుల గురించి అడిగి తెలుసుకున్నారు. దొడ్డు రకం, సన్నరకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని గన్ని బ్యాగులలో తూకం వేసే కుప్పలన్నింటిని ఆరబెట్టి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలను పాటించి ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకి సంబంధించి గన్ని బస్తాలు పంపించడం, ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయడం, సన్న దాన్యానికి బోనస్ చెల్లింపులపై పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడి జిల్లాకు మొదటిసారి వచ్చిన ఆయనకు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ధాన్యం అన్లోడ్ సమస్యలు, హమాలీలు, లారీల సమస్యలపై ఆయనకు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమములో జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి, డిసిఎస్ఓ షా ఫైజుల్ హుస్సేనీ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి , డిసిఓ సర్దార్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎల్ల రాజు



**సుల్తానాబాద్, నవంబర్ 05 (నినాదం న్యూస్)** : పెద్దపల్లి జిల్లా ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అ సోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా సుల్తానాబాద్ కు చెందిన ఎల్ల రాజును నియమించారని జిల్లా అ ధ్యక్షుడు పోగుల విజయకుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తన నియమానికి సహకరించిన ఫోటోగ్రాఫర్స్ వీ డియో గ్రాఫర్స్ పేరుపేరునా ధన్యవాదాలు తెలి పారు. అలాగే జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కా ర్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్ తో పాటు వాకర్ మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.


# రోడ్డు పనులు పరిశీలన

- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**సుల్తానాబాద్, నవంబర్ 05 (నినాదం న్యూస్)** : సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని చెరువు కట్ట నుండి నూతనంగా నిర్మాణం చేపడుతున్న రోడ్డు పనులను మంగళవారం ఏ ఈ సతీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో ప్రజలకు ఆధునిక సౌకర్యాలు కల్పించాలనే సంకల్పంతో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజ మల్లు, ప్రత్యేక చొరవతో రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నారని ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిర్మాణ పనులను చేపట్టాలని కాంట్రాక్టర్ కు సూచించారు. నిత్యం రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌ న్సిలర్ నిషాద్ రఫీక్, మున్సిపల్ సిబ్బంది కాలనీ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలి



**చౌటుప్పల్, నవంబరు 05(నినాదం న్యూస్):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే తమ ధాన్యాన్ని విక్రయించి రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాళ్లసింగారం, పంతంగి, అంకిరెడ్డిగూడెం ,గుండ్ల బావి, ఎస్.లింగోటం ,నేలపట్ల, మందోల్లగూడెం ,ఎఎంసి చౌటుప్పల్ కేంద్రాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఆయా కేంద్రాలలో రైతులకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు.రైతులు తమ ధాన్య రాశులలో తాలు, తేమా, మట్టిపెడ్డలు లేకుండా తమ ధాన్యాన్ని శుభ్రపరచుకోవాలని రైతులకు తెలిపారు.తేమశాతం 17లోపు ఉండేటట్టు రైతులు తమ ధాన్యాన్ని ఎండబెట్టుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, కల్పించాలని తెలిపారు.గన్ని బ్యాగులను ఎప్పటికప్పుడు కొరత లేకుండా సివిల్ సప్లయ్ వారి నుండి తెప్పించుకోవలసినదిగా సెంటర్ ఇన్‌చార్జిలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి వై.రమేష్ పాల్గొన్నారు.

# పాఠకులకు అన్ని సదుపాయాలు కల్పించాలి

- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గ్రంధాలయానికి వచ్చే పాఠకులకు అన్ని సదుపాయాలు కల్పించాల్సినబాధ్యత అధికారులపై ఉందని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ అన్నారు. మంగళవారం ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా గ్రంథాలయానికి కావలసిన సదుపాయాలు, పుస్తకాలు, అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో ప్రతి రోజూ ఎంతమంది వస్తున్నారు రెగ్యులర్ గా వచ్చేవాళ్ళు ఎంతమంది వారికి కావలసిన పుస్తకాల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో చదువుకోవడానికి వస్తున్న విద్యార్థులకు,వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే నిరుద్యోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేసి వారికి సహకరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. గ్రంథాలయంలో సమస్యలు, ఇతర అవసరాల గురించి రాష్ట్ర మంత్రి సీతక్క, ,స్టేట్ చైర్మన్ రియాజ్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధికారులు,ఉద్యోగులు, మండల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించండి

- టీయస్ యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య



**మంగపేట, నవంబర్ 05 (నినాదం న్యూస్) :** ఉపాధ్యాయల కోసం పరితపించే అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మరోసారి గెలిపించాలని టీయస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య కోరారు. వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేట, తిమ్మంపేట, కమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, బ్రాహ్మణపల్లి, చుంచుపల్లి, కోమటిపల్లి ఆశ్రమ పాఠశాలలు, మంగపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలను తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయస్ యుటీఎఫ్ ) సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా టీయస్ యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి నిత్య ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేశారని, శాసన మండలిలో ఉపాధ్యాయ సమస్యలను లేవనెత్తి ఎన్నో సమస్యలకు పరిస్కారం చూపారని తెలిపారు. జీవో నెంబర్ 317కు సంబంధించి సబ్ కమిటీ ఇచ్చిన రిపోర్టును వెంటనే విడుదల చేసి బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కన్వెర్టెడ్ ఆశ్రమ ఉన్నత పాఠశాలకు పోస్టులు మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న డిఏ లు విడుదల చేయాలని, ట్రెజరీలలో ఆమోదం పొంది పెండింగ్ లో ఉన్న బిల్లులను క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయస్ యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు, ములుగు జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య, జిల్లా కోశాధికారి ములుకాల వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి కొండ చెంచయ్య, మంగపేట మండల అధ్యక్ష కార్యదర్శులు గుండం పురుషోత్తం, జాటోతు సురేష్, ఉపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, అల్లెం శ్రీనివాస్, నరేష్ తదితరులుపాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలులో ఇబ్బందులు రాకుండా యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

- ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి






**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 05 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేసేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం మొగుళ్లపల్లి మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు విచ్చేసిన ప్రత్యేక అధికారికి జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా జిల్లాలో కొనుగోళ్లు చేపట్టాలని, దాన్యం కొనుగోళ్ల ప్రక్రియను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. దాన్యం కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సన్న, దొడ్డు రకం దాన్యం బస్తాలు విడివిడిగా భద్ర పరచాలని, రకాలు గుర్తించడానికి వీలుగా చేరిగిపోకుండా గుర్తులు వేయాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన దాన్యం ట్యాగింగ్ చేసిన మిల్లులకు రవాణా చేసేందుకు, రవాణాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మిల్లర్లు దాన్యం దిగుమతికి జాప్యం జరుగకుండా హమాలీలను సిద్ధంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి మన జిల్లాకు దాన్యం రాకుండా సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ఠ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో పిఏ సీఎస్ చైర్మన్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీర్మార్ మల్లన్న ఆర్ కృష్ణయ్యను కలిసిన బీసీ సంఘాల నేతలు





**కాటారం నవంబర్ 05 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ కు చెందిన బీసీ సంఘ నేతలు ఎమ్మెల్సీ తీర్మర్ మల్లన్న మరియు ఆర్ కృష్ణయ్య ను హైద్రాబాద్ లో కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బీసీ కులగణనలో తలెత్తే ఇబ్బందులను,బీసీ సమస్యలను మల్లన్న దృష్టికి తీసుకెళ్లారు. గతంలో అన్ని బీసీ సంఘాలు రెడ్డి గాండ్ల కులస్థులు బీసీలు కాదని చేసిన పోరాటంలో భాగంగా గత ప్రభుత్వాలు బీసీలు కాదని 2002 ఎస్ సి బి సి నం ఏపీ 2002 , జీవో నెంబర్ 320/సి 2/2007 మరియు 2.8.2010 బీసీ కమిషన్ ఛైర్మెన్ జస్టిస్ దాల్వా సుబ్రమణ్యం ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా రెడ్డి గాండ్ల కులస్థులు బీసీలు కాదని,రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారని వారికి బీసీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వద్దని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు గతంలో ప్రభుత్వం రద్దు చేసినప్పటికీ వారు ప్రస్తుతం జరుగుతున్న కులగణనలో మళ్ళీ బీసీలుగా గుర్తించబడాలనే ప్రయత్నం చేస్తున్నారు.. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్,వరంగల్,అదిలాబాద్ జిల్లాలో నివసిస్తున్న రెడ్డి గాండ్ల కులస్థులు బీసీలు కాదని అన్ని బీసీ కుల సంఘాలు ఐక్యతా రాగంతో ముందుకు వచ్చి చేస్తున్న పోరాటానికి బీసీ కులాల ఆపద్బాంధవుడు, పేదల ఆశాజ్యోతి,పట్టభద్రుల శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ తీర్మర్ మల్లన్న ను కలువడంతో అతను సానుకూలంగా స్పందించి, బీసీ కులాల పక్షపాతిగా న్యాయం చేస్తానని అన్నారు.. ఈ కార్యక్రమంలో గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం కాటారం సబ్ డివిజన్ అధ్యక్షులు నిడిగొండ మైనర్ బాబు,కుమ్మరి సంఘం నాయకులు సముద్రాల తిరుపతి,నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు విజయగిరి సమ్మయ్య,ముదిరాజ్ సంఘం నాయకులు గడ్డం స్వామి,యాదవ సంఘం నాయకులు ఆత్మకూరి స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చౌర్యం తేలినా చర్యలు శూన్యం

- **ఇసుక రీచ్ రైజింగ్ కాంట్రాక్టర్లపై అంత ప్రేమ ఎందుకో**
- **విద్యుతు అధికారుల తీరుపై విమర్శలు**

**మంగపేట, నవంబర్05 (నినాదం న్యూస్) :** ములుగు జిల్లా మంగపేట మండలంలోని చుంచుపల్లి ఇసుక రీచ్ వద్ద ఇసుక రీచ్ రైజింగ్ కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా రేయింబవళ్లు యధేచ్ఛగా విద్యుత్ చౌర్యం చేస్తున్నా విద్యుత్తు అధికారులు, సిబ్బంది చూసీ చూడనట్లు మామూలుగా ఉండడం పలు విమర్శలకు తావిస్తుంది. చుంచుపల్లి ఇసుక రీచ్ వద్ద ఇసుక రీచ్ రైజింగ్ కాంట్రాక్టర్లు యధేచ్ఛగా విద్యుత్ చౌర్యం చేస్తున్న సంగతి విద్యుత్తు అధికారులకు, సిబ్బందికి కొంత మంది సమాచారం ఇవ్వగా ఇసుక రీచ్ వద్దకు వెళ్ళిన విద్యుత్తు అధికారులు, సిబ్బంది అక్కడ అక్రమంగా ఉన్న కనెక్షన్లను తొలగించారు. విద్యుత్తు అధికారులు, సిబ్బంది అక్కడ నుండి బయటకు రాగానే ఇసుక రీచ్ రైజింగ్ కాంట్రాక్టర్లు మళ్ళీ యధేచ్ఛగా విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డారు. ఈ విషయంపై కొంతమంది మరోమారు విద్యుత్తు అధికారులకు, సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న తర్వాత మరో మారు విద్యుత్ చౌర్యం చేస్తున్నట్లు తేలడంతో మాల్లె అక్కడి కనెక్షన్లు తొలగించారు. అంతే కాని ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో ఇసుక



రీచ్ రైజింగ్ కాంట్రాక్టర్లు మళ్ళీ యధేచ్ఛగా విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డారు. చుంచుపల్లి ఇసుక రీచ్ వద్ద ఇసుక రీచ్ రైజింగ్ కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా రేయింబవళ్లు యధేచ్ఛగా విద్యుత్ చౌర్యం చేస్తున్న సంగతి పలు మార్లు సాక్షాత్తు విద్యుత్ అధికారులకు, సిబ్బందికి కనిపించినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారికంగా



విద్యుత్తు అధికారుల నుండి కనెక్షన్, అనుమతులు పొందకుండానే విద్యుత్ మీటర్లు వేయకుండా, అక్రమ కనెక్షన్ ఇచ్చి విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డ వారిపై విద్యుత్ అధికారులకు, సిబ్బందికి అంత ప్రేమ ఎందుకో అని పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలు కరపత్రాల ఆవిష్కరణ



**చౌటుప్పల్, నవంబర్ 05(నినాదం న్యూస్):** ఈనెల 10,11 తేదీలలో వలిగొండ పట్టణంలో జరిగే డివైఎఫ్ఐ ద్వితీయ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐజిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ కోరారు. చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో డివైఎఫ్ఐ జిల్లా మహాసభలు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యువతను కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మోసగిస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం గడుస్తున్నా హామీ నెరవేర్చలేదని అన్నారు. వలిగొండలో జరిగే మహాసభలకు 600 యువత హాజరవుతారని, విద్య ఉపాధి అవకాశాలకై ఉద్యమ కార్యచరణ రూపొందుతుందని అన్నారు. ఉపాధి అవకాశల కోసం ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాస్ నరేష్, పల్లె శివకుమార్ ,నాయకులు దొడ్డి లింగస్వామి, బోదాసు వెంకటేశం, బోడిగే సైదులు,వనం విజయ్ కుమార్, పల్లె అనిల్ కుమార్, పాలమాకుల రాకేష్,గంగాదేవి లింగస్వామి, మాదాగోని లింగస్వామి, మనీ పాల్గొన్నారు.

# టీవీ దొంగతనం కేసులో సీసీ కెమెరాల సహాయంతో నిందితుని అరెస్ట్

- **ఎల్ ఈడి టీవీ స్వాధీనం**
- **కాటారం ఎస్సై మ్యాక అభినవ్**




**కాటారం నవంబర్ 05 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ కళాశాలలో జరిగిన దొంగతనం కేసులో నిందితుణ్ణి సీసీ కెమెరాల సహాయంతో గుర్తించి అరెస్ట్ చేయడం జరిగిందని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ మంగళవారం తెలిపారు. ఆదివారం రోజున రాత్రి సమయంలో కాటారం ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ బాయ్స్ కళాశాలలో ల్యాబ్ లో భద్రపరచిన సామ్ సంగ్ ఎల్ఈడి టీవీ ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి, లోపలికి చొరబడి ఎత్తుకెళ్లడం జరిగినదని కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మ్యాక అభినవ్ పేర్కొన్నారు దర్యాప్తు లో భాగంగా, సీసీ కెమెరాలను పరిశీలించి నిందితుడు గంట పరిపూర్ణం కాటారం మండలకేంద్రంలో గంటగూడెం కాలనీ నివాసుడిగా గుర్తించి మంగళవారం కాటారం లోని అతని ఇంటివద్దనే నిందితుణ్ణి అరెస్ట్ చేసి, అతని నుండి దొంగిలించబడిన ఎల్ ఈడి టీవీ విలువ 66,000 ని స్వాధీనం చేసుకొని, నిందితుడిని రిమాండ్ కు తరలించారు నిందితుడు గంట పరిపూర్ణం ఇదివరకు గత 2022 సంవత్సరంలో ట్రాక్టర్ బ్యాటరీ దొంగతనం కేసు, గత ఏప్రిల్ నెలలో గంజాయి కేసులో నిందితుడిగా ఉండి, జైలుకి కూడా వెళ్ళి ఇటీవలే బెయిల్ పై వచ్చి ఇంటివద్దనే ఉంటూ, తనకు జల్సాలు చేయడానికి డబ్బులు దొరకనందున తాను ఇట్టి దొంగతనానికి పాల్పడ్డానని విచారణలో ఒప్పుకున్నట్లు ఎస్సై అభినవ్ తెలిపారు. ఈ విచారణలో సిబ్బంది కానిస్టేబుల్స్ లవన్, సంపత్, నాగరాజు, రఘు, నరేష్, హోం గార్డ్స్ తిరుపతి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై అభినవ్ మాట్లాడుతూ ఈ విధంగా ప్రతి గ్రామాలలోని ప్రజలు ప్రధాన కుడళ్ళలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల ద్వారా నేరలను అదుపు చేయడం సాధ్యమవుతుందని అందరు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని ఎస్సై కోరారు.

# తేజ విద్యాలయంలో 68వ నియోజకవర్గ స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడోత్సవాలు



**కోదాడ నవంబర్ 5(నినాదం న్యూస్):** కోదాడ పట్టణ పరిధిలోని కోమరబండ గ్రామ శివారు లోని తేజ విద్యాలయాలో మంగళవారం68వ ఎస్. జి. ఎఫ్ కోదాడ నియోజకవర్గం స్థాయి అండర్ 17,14 నియోజకవర్గస్థాయి బాల బాలికల కోకో పోటీలను ఏం ఈ ఓ సలీంషరీఫ్ జిల్లా ఎస్. జీ.ఎఫ్ సెక్రటరీ హాజీం బాబాలు ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతు విద్యార్థులు క్రీడలలో రాణించి కోదాడకు పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉస్తెల రమా సోమిరెడ్డి. క్రీడా కన్వీనర్ కొండల్ పెట్ట టీఎస్ నియోజకవర్గ కార్యదర్శిపి.ప్రకాష్ టిజిపేట జిల్లా కార్యదర్శిలఎం.సీతారాం రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు

# ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**- కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ..**



**కోదాడ(అనంతగిరి), నవంబర్ 5 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక స్థితిగతుల ఇంటింటి సర్వేను పకడిబందీగా నిర్వహించాలని కోదాడ ఆర్డివో సూర్యనారాయణ ఆదేశించారు అనంతగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలోఎన్నిమరేటర్లకు, మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడి పలు సూచనలు చేశారు. ఇప్పటికే గ్రామాల్లో కుటుంబాలకు గుర్తింపు సర్వే నిర్వహించినందున కుటుంబ వివరాలను ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. ప్రతి కుటుంబ యజమాని తెలిపిన వివరాలను మాత్రమే సర్వేలో పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి తాహసీల్దార్ హిమబిందు, మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ శ్రీధర్, డిస్టిక్ ట్రైనర్ రమేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ మంగ, పాల్గొన్నారు.

# బిష్ణోయ్ ఫొటోలతు టీషర్టులు

## ఇ-కామర్స్‌పై నెటిజన్ల ఫైర్

**న్యూఢల్లీ, నవంబర్ 5 (నినాదం న్యూస్) :** బాలీవుడ్ స్టార్ నటుడు సల్మాన్ ఖాన్‌కు వరుస హత్య బెదిరింపులు, బాబా సిద్ధిఖీ హత్య కేసు, జైల్లో ఉంటూనే టార్గెట్లను పూర్తి చేస్తుండటం వంటి కారణాలతో బిష్ణోయ్ పేరు దేశ వ్యాప్తంగా మార్మోగిపోతోంది. ఈ నేపథ్యంలో మీషో, ఫ్లిప్‌కార్ట్, టీషాపర్ వంటి ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు గ్యాంగ్‌స్టర్ చిత్రాలతో కొన్ని టీషర్టులను విక్రయించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఆయా ప్లాట్ ఫామ్‌లు లారెన్స్ బిష్ణోయ్ చిత్రాలతో కూడిన టీషర్ట్‌లను ఆన్‌లైన్ ద్వారా విక్రయిస్తున్నాయి. ఆ టీషర్ట్స్‌పై బిష్ణోయ్‌ను 'గ్యాంగ్‌స్టర్', 'హీరో' అంటూ పేర్కొనడం ప్రధానంగా చర్చకు దారితీస్తోంది. మీషో సంస్థ ఈ టీషర్ట్స్ ధరను రూ.166 నుంచి రూ.177 తో విక్రయిస్తోంది. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకూ అన్ని సైజుల్లోనూ ఈ టీషర్ట్‌లను తమ సైట్‌లో అందుబాటులో ఉంచింది. వీటిని చూసిన అలీషాన్ జాఫ్రీ అనే జర్నలిస్టు ఆ ఫొటోలను ఎక్స్ వేదికగా పోస్టు చేయడంతో.. ఈ అంశం వెలుగులోకి వచ్చింది. దీనిపై నెటిజన్ల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సదరు ప్లాట్‌ఫామ్స్‌పై నెటిజన్లు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో మీషో దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. ఆయా ఉత్పత్తులను వెబ్‌సైట్ నుంచి తొలగించేందుకు తక్షణమే చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. 'ఉత్పత్తులను వెబ్‌సైట్ నుంచి తొలగించేందుకు తక్షణమే చర్యలు తీసుకున్నాం. మా వినియోగదారులందరికీ సురక్షితమైన, విశ్వసనీయమైన షాపింగ్ ప్లాట్‌ఫామ్‌ను అందించేందుకు మీషో కట్టుబడి ఉంది' అంటూ మీషో ప్రతినిధి ఒకరు తెలిపారు.

# నేడు నీటి సరఫరా బంద్

- **చార్ బౌలి వాటర్ ట్యాంక్ యందు దెబ్బతిన్న వాల్వ్ కు కొనసాగుతున్న మరమ్మతులు**

**వరంగల్ ప్రతినిధి నవంబర్ 05 (నినాదం న్యూస్) :**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని వరంగల్ పరిధి చార్ బౌలీ వాటర్ ట్యాంక్ యందు 450 ఎం ఎం డయా వాల్వు దెబ్బ తిన డం వల్ల మరమత్తు పనులు కొనసాగుతున్నందున నేడు (బుధవారం) వాటర్ ట్యాంక్ పరిధిలోని ప్రాంతాలైన గిర్మాజి పేట, మండి బజార్, నిజాంపుర, రాధికా టాకీస్ గల్లీ, లక్ష్మిపురం, పాత కొత్త చార్ బౌలి, ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని బల్దియా ఈఈ రామోజు శ్రీనివాస్ నేడొక ప్రకటనలో తెలిపారు.

# రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని రాస్తారోకో



**చౌటుప్పల్, నవంబర్ 05(నినాదం న్యూస్):** రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మార్కండేయ దేవాలయం నుండి వలిగొండ నాగారం వెళ్ళే రోడ్డును అసంపూర్తిగా ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ రోడ్డు గురించి అనేక పర్యాయాలు నిరసన తెలిపిన ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తి చేయడంతోపాటు అసంపూర్తి గా ఉన్న డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈసమస్యపై స్థానిక ఎంఎల్ఏ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజల సౌకర్యార్థం బిటి రోడ్డు చేసి డ్రైనేజీ పై స్లాబ్ వేయించాలని కోరారు. నిర్మాణం చేయని యెడల అఖిలపక్ష ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి బడుగు లక్ష్మయ్య ,మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్, మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు,బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్దన్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ పాలజు శ్రీదర్ బాబు , బీజేపీ రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి ,జిల్లా బీజేపీ నాయకులు ఉడుగు వెంకటేష్ గౌడ్ ,ముత్యాల భూపాల్ రెడ్డి ,వనం ధనుంజయ,గోషిక పురుషోత్తం, గోషికా నరహరి,టీడీపీ నాయకులు గోవిందా చారి,యట వెంకటేశం,తడక కోటేశ్వార్, గొషిక పాండు,గుర్రం నరసింహ, బోసి నరసింహ,చిన్నం కృష్ణ, కృష్ణతేజా,గణేష్,ఉపేందర్ చారి,సంజయ్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

- **పుట్టలో పాలుపోసి భక్తి చాటుకున్న మహిళలు**



**వేములవాడ,నవంబర్5 నినాదం న్యూస్):** కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగగా జరుపుకుంటారు. నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోసి పూజలను చేస్తారు. తెలుగు రాష్ట్రాల్లో నాగుల చవితి వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ప్రకృతి మానవ మనుగడకు జీవనాధారమైనది. కనుక చెట్టును, పుట్టను, రాయిని, నదులను, పశు పక్ష్యాదుల సహా సమస్త ప్రాణికోటిని దైవస్వరూపంగా భావించి పూజిస్తారు. అందులో భాగంగానే నాగుపామును నాగరాజుగా, నాగదేవతగా పూజిస్తారు. నాగుల చవితికి పుట్టకు నూలు చుట్టి పూజ లు చేస్తారు. పట్టణం, పల్లెలు అనే తేడా లేకుండా నాగు పాము పుట్టల వద్ద స్థానిక దేవాలయాల వద్ద సుబ్రహ్మణ్య స్వామీ ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణెశ్వర స్వామి దేవస్థానం వద్ద నాగుల చవితి సందర్భంగా భక్తులు పుట్టలో పాలు పోయటానికి ఉదయం నుండి బారులు తీరారు. పుట్టకు పూజలు చేసి పాలు పోసి తమని చల్లా చూడమంటూ నాగదేవతను వేసుకుంటున్నారు. వేములవాడ,ధర్మపురిలో నాగుల చవితి వేడుకలు మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కార్తీక మాసం నాగుల చవితి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి తెల్లవారుజాము నుండే పుట్టలో పాలు పోసేందుకు మహిళలు తరలివచ్చారు. నాగదేవత విగ్రహంపై పాలు పోసి, మొక్కలు చెల్లించుకుంటున్నారు. పుట్టపై దీపం వెలిగించి, పూలు, పండ్లు పెట్టి నాగేంద్రుడి కృపాకటాక్షాలు తమపై ఉండాలని పుట్ట మట్టి బొట్టు పెట్టుకొని పూజలు నిర్వహించారు. పలు జిల్లాలోని ప్రజలు తెల్లవారు జామునుండే ప్రత్యేక పూజలు చేస్తున్నారు. సిద్దేశ్వరాలయం, వేయి స్తంభాల గుడి, రామప్ప, కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మహిళా భక్తులు నాగేంద్ర స్వామిని దర్శించుకుని పుట్టలో పాలు పోసి, ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

# వికీపీడియాకు కేంద్రం నోటీసులు జారీ

న్యూఢల్లీ, నవంబర్ 5 **నినాదం న్యూస్)** : ప్రముఖ వ్యక్తులు.. చారిత్రక కట్టడాలు.. ప్రముఖ ప్రదేశాలు.. ఇలా ఏ సమాచారం కావాలన్నా ముందుగా గుర్తొచ్చేది వికీపీడియా. ఈ ఎన్‌సైక్లోపీడియా మనకు చితంగా సమాచారన్ని అందిస్తోన్న విషయం తెలిసిందే. అయితే, ఈ వికీపీడియాకు కేంద్రం నోటీసులు జారీ చేసింది. ఇందులో కచ్చితత్వం లేని సమాచారం ఉంటోందన్న ఫిర్యాదుల మేరకు నోటీసులు పంపింది. వికీపీడియాలో పక్షపాతంగా సమాచారం ఉంటోందని పలువురు నుంచి ఫిర్యాదులు అందినట్లు కేంద్రం నోటీసుల్లో తెలిపింది. చిన్న సంపాదకులకు, సంస్థలకు కూడా కంటెంట్‌పై ఎడిటోరియల్ నియంత్రణ ఉంటుందని.. వికీపీడియాకు ఆ వ్యవస్థ ఎందుకు లేదని ప్రశ్నించింది. వికీపీడియాను మధ్యవర్తిగా కాకుండా.. పబ్లిషనర్‌గా ఎందుకు పరిగణించకూడదని ప్రశ్నించింది. కొంతమంది వ్యక్తులతో కూడిన బృందానికి మాత్రమే ఈ పేజీల్లోని సమాచారంపై నియంత్రణ ఉందనే అభిప్రాయం ప్రజల్లో ఉందని పేర్కొంది. కాగా, ఇటీవలే వికీపీడియా న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే.
ప్రముఖ న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐ కూడా వికీపీడియాపై కోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు దావా వేసింది. ఈ విషయంలో ఢల్లీ హైకోర్టు వికీపీడియాపై ఆగ్రహం కూడా వ్యక్తం చేసింది.

## ఆటో బోల్తా:తప్పిన ప్రాణాపాయం

**సిద్దిపేట,నవంబర్5 (నినాదం న్యూస్)** ఫ సిద్దిపేట జిల్లాలో ఘోర ప్రమాదం తప్పింది. ఆటో అదుపుతప్పి బోల్తా పడటంతో 10 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. ఈ సంఘటన దుబ్బాక శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విద్యార్థులను తీసుకొని స్కూల్‌కు వెళ్తుండగా దుబ్బాక శివారులోకి ఆటో రాగానే అదుపుతప్పి బోల్తా పడిరది. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను దుబ్బాక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## బేస్‌బాల్ ఆడుతూ విద్యార్థి మృత్యువాత

**నిర్మల్,నవంబర్5(నినాదం న్యూస్) :**
బేస్ బాల్ ఆడుతూ ఓ విద్యార్థి మృత్యు ఒడిలోకి చేరాడు. ఈ విషాదకర సంఘటన మంగళవారం ఉదయం నిర్మల్ జిల్లాలో చోటు చేసుకుంది. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎంజేపీ పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థి ఫయాజ్ హుస్సేన్ ఉదయం బేస్ బాల్ ఆడుతూ అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన ఉపాధ్యాయులు వెంటనే ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు విద్యార్థి మృతి చెందినట్లు ధృవీకరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ధనికుల వద్దకు తిరుపతి లడ్డూలు..!

## టీటీడీపై విమర్శలు

**చెన్నై, నవంబర్ 5 (నినాదం న్యూస్) :** ఖరీదైన భక్తుల చెంతకు చేర్చేందుకు కొంతమంది టీటీడీ సిబ్బంది ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టీటీడీ ఆధ్వర్యంలో టి.నగర్ వెంకటనారాయణరోడ్డులో వెంకటేశ్వరస్వామి ఆలయం ఉన్న విషయం తెలిసిందే. తిరుమల తరహాలోనే ఇక్కడా ఆలయ ప్రాంగణంలోనే లడ్డూలను విక్రయిస్తుంటారు. అయితే గత కొంతకాలంగా వారానికి రెండుసార్లు తిరుమల నుంచి లడ్డూలు వస్తుండడంతో భక్తులకు విరివిగా లభ్యమవుతున్నాయి. కొన్నిసార్లు అవసరానికి మించి లడ్డూలు వస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కొంతమంది ఆలయ సిబ్బంది లడ్డూలను ధనికులైన భక్తుల నివాసాలకు తీసుకెళ్లి ఇస్తున్నట్లు సమాచారం. స్వామివారి ప్రసాదాన్ని అందించి, వారి నుంచి తమకు 'కావాల్సిన'వి పొందుతున్నట్లు తెలిసింది.ఇటీవల కాలంలో ఈ 'ప్రసాద వితరణ' మరీ ఎక్కువైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిని అరికట్టాలని పలువురు భక్తులు కోరుతున్నారు. దీనిపై ఇప్పటికే టీటీడీ విజిలెన్స్ కు ఫిర్యాదులు అందినట్లు తెలిసింది. రెండు వారాల క్రితం ఇక్కడకు తనిఖీకి వచ్చిన విజిలెన్స్ అధికారులకు సైతం ఫిర్యాదులం దాయి. దీనిపై విజిలెన్స్ అధికా రులు సైతం ఆరా తీసినట్లు తెలిసింది. ఈ ఆరోపణలు నిజమని తేలడంతో విజిలెన్స్ అధికారులు నివేదికను రూపొందించినట్లు సమాచారం. దీనిపై త్వరలోనే చర్యలుంటాయని టీటీడీ వర్గాలు తెలిపాయి. కాగా ఇద్దరు ఉద్యోగులు సుదీర్ఘకాలంగా చెన్నై ఆలయంలోనే పని చేయడం పట్ల కూడా విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదులందినట్లు తెలిసింది.



# కొనసాగుతున్న ఎమ్మెల్యే పాల్వాయి దీక్ష

**- అటవీ అధికారులపై చర్యకు డిమాండ్**

**కొమురంభీం,నవంబర్5 (నినాదం న్యూస్):** అటవీ అధికారులపైచర్యతీసుకోవాలని కోరుతూ చేపట్టిన ఎమ్మెల్యే పాల్వాయి దీక్ష కొనసాగుతున్నది. సిర్పూర్ (టీ ) అటవీ శాఖ కార్యాలయం ముందు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు నిరాహార దీక్ష కొనసాగుతోంది. ఈ దీక్ష రెండురోజులుగా కొనసాగుతోంది. సోమవారం నుంచి ఎమ్మెల్యే దీక్ష చేస్తుండటంతో ఆయన ఆరోగ్యంపై బీజేపీ నేతలు ఆందోళన చెందుతున్నారు. వైద్యులు ఎమ్మెల్యేను పరీక్షించారు. బెంగాలీ క్యాంపు రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, అక్రమ కేసులు పెట్టిన అటవీ అధికారులపై చర్యలకు ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. అమాయక రైతులపై అటవీశాఖ దాడులు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునేదాకా దీక్ష విరమించేది లేదని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు స్పష్టం చేశారు.కాగా.. వారం రోజుల క్రితం మండలంలోని బెంగాళీ క్యాంపునకు చెందిన ఏడుగురిపై అక్రమంగా కేసుపెట్టి చితకబాదిన అటవీశాఖ అధికారుల తీరును నిరసిస్తూ నిరాహారదీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో సైతం అటవీశాఖ అధికారులు వన్యప్రాణులను చంపారన్న నెపంతో లక్షలు వసూలు చేసి కాగజ్‌నగర్ డీఎఫ్‌వోకు కట్టబెట్టారని ఆరోపించారు. అలాగే కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో కేంద్ర ప్రభుత్వం నుంచి అటవీశాఖకు మంజూరైన కంపా నిధులలో అటవీ అధికారులు లక్షలరూపాయల అవినీతికి పాల్పడ్డారని అవికూడా బహిర్గతం చేయాలన్నారు. అటవీశాఖ అధికారులపై రాష్ట్ర మంత్రి, మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు.

# శోక నగరాన్ని సందర్శించండి

**- రాహుల్ రాక సందర్భంగా హరీష్ రావు పోస్ట్**

**హైదరాబాద్,నవంబర్5 (నినాదం న్యూస్) :** హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీ ముందుగా అశోక్‌నగర్ వెళ్లాలని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాహుల్‌ను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీ.. అశోక్‌నగర్ వెళ్లాలని.. అక్కడి నిరుద్యోగ యువతను కలవాలని.. ఆ యువత పట్ల ప్రభుత్వం ఎలా ప్రవర్తించిందో చూడాలంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మాజీ మంత్రి పోస్టు చేశారు. ఇటీవల గ్రూప్ 1 విద్యార్థుల ఆందోళనలతో హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో తీవ్ర హైటెన్షన్ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. జీవో నెంబర్ 29ను రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు ఆందోళనకు దిగారు. పెద్ద ఎత్తున నిరుద్యోగులు నిరసనకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో పోలీసులు వారిని అడ్డుకోవడంతో పాటు అరెస్ట్‌లు చేశారు. పలు చోట్ల లాఠీచార్జ్‌లు కూడా జరిగాయి. నిరుద్యోగుల ఆందోళన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం హైదరాబాద్‌కు వస్తున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్‌ను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అశోక నగరాన్ని సందర్శించండి రాహుల్ గాంధీ.. మీరు ఎన్నికల ముందు అశోక్ నగర్‌లో నిరుద్యోగ యువతను కలిసిన ప్రదేశంలోనే, మీ సో%-%కాల్డ్ ప్రజా పాలన విద్యార్థులపై కర్కశంగా వ్యవహరించింది. లాఠీ చార్జ్ చేసి వీపులు పగలగొట్టింది. ఈ దారుణాలు మీరికి తెలుసా. హైదరాబాద్‌కు వస్తున్న మీరు ఒకసారి అశోక్ నగర్‌ను సందర్శించి ఆ విద్యార్థులతో మాట్లాడి.. వారి ఆవేదనను వినండి, శోక నగర్‌గా మార్చిన మీ ప్రభుత్వ తీరును చూడండి. మీరు వాగ్దానం చేసిన 2 లక్షల ఉద్యోగాల్లో కనీసం 10? ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా ఇవ్వలేదు. టీఎస్పీఎస్సీని యూపీఎస్సీ తరహాలో ప్రక్షాళన చేస్తామని ప్రకటించారు, ప్రక్షాళన సంగతి దేవుడెరుగు, టీఎస్పీఎస్సీని టీజీపీఎస్‌గా పేరు మార్చి చేతులు దులుపుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పారు, కానీ అది కేవలం జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మిగిలిపోయింది. పది నెలల కాలంలో నిరుద్యోగ భృతి, 5 లక్షల రూపాయల యువ వికాసం పథకం వంటి హామీలు ఊసు కూడా లేదు. నిరుద్యోగుల పట్ల, విద్యార్థుల పట్ల మీరు మీ పార్టీ చూపిన కపట ప్రేమ బట్టబయలైంది. కాంగ్రెస్ ప్రభుత్వ కర్కశ పాలనను నిరుద్యోగ యువత తప్పకుండా గుర్తుపెట్టుకుంటుందని అంటూ ఎక్స్‌లో హరీష్‌రావు పోస్టు చేశారు.



# బెళగావిలో ఔరంగజేబు బ్యానర్ల ఏర్పాటు

**- తీవ్ర ఉద్రిక్తత**

**బెంగళూరు, నవంబర్ 5 (నినాదం న్యూస్) :** కర్ణాటకలోని బెళగావిలో ఏర్పాటు చేసిన ఓ బ్యానర్ తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మొఘల్ పాలకుడు ఔరంగజేబు జయంతి సందర్భంగా గుర్తు తెలియని వక్తులు బెళగావిలోని షాహూ నగర్‌లో ఓ బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. అఖండ భారత్‌ను నిర్మించిన నిజమైన పాలకుడని, సుల్తాన్-ఇ-హింద్ అని అందులో పేర్కొన్నారు. దీనిపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో అక్కడ ఘర్షణ వాతావరణం ఏర్పడిరది. మత ఘర్షణలు సృష్టించడానికే దీనిని ఏర్పాటు చేశారని ఆరోపించారు. అప్రమత్తమైన పోలీసులు ఆ బ్యానర్‌ను తొలగించారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆ ప్రాంతంతో భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. దీంతో పరిస్థితి కాస్త సద్దుమనిగినట్లు కనిపించింది. అయితే బ్యానర్ నుంచి ఎందుకు తొలగించారని ప్రశ్నిస్తూ మరో వర్గానికి చెందిన కొందరు సోషల్ మీడియాలో పోస్టులు చేశారు. అక్కడే ఉన్న హిందూ జాతీయ వాది అయి వీర్ సావర్కర్ బ్యానర్‌ను ఎందుకు తీసేయలేదని నిలదీశారు. ఆ బ్యానర్‌ను వెంటనే తొలగించేకపోతే తామే ఆ పని చేస్తామంటూ హెచ్చరించారు. దీంతో పోలీసులు ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు.




# రాహుల్ స్వాగతంలో అంబనీతో ఉన్న ఫ్లెక్సీలు

**కావాలనే చేశారని మండిపడుతున్న అనుచరులు**

**హైదరాబాద్,నవంబర్5 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రాష్ట్రంలో పర్యటించనున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలుకుతూ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వాటిలో ప్రముఖ పారిశ్రామిక వేత్త అదానీతో కలిసి రేవంత్ రెడ్డి దిగిన ఫ్లెక్సీలు కూడా ఉన్నాయి. అయితే కొందరు వీటిని కావాలనే ఏర్పాటుచేసినట్లు అర్థంఅవుతోంది. దీనిపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అదానీ కంపెనీతో ఒప్పందం చేసుకోవడం, పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించడం జరిగింది. అయితే రామన్నపేటలో అంబానీకి చెందిన అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని స్థానికులు మండిపడుతున్నారు. ఇది అంబానీ రేవంత్ బంధానికి నిదర్శనమని చెబుతున్నారు. ఈ క్రమంలో కొందరుకావాలనే ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు అర్థం అవుతోంది.

## చెట్టును ఢీకొన్న ఆటో

**13మంది విద్యార్థులకు తీవ్ర గాయాలు**

**సిద్దిపేట,నవంబర్5 (నినాదం న్యూస్) :** విద్యార్థులను పాఠశాలలకు తరలించే ఆటో అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న ఘటనలో 13 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ శివారులో చోటు చేసుకుంది. దుబ్బాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కమ్మర్ పల్లి గ్రామానికి చెందిన 13 మంది విద్యార్థులు దుబ్బాక పట్టణంలోని రెండు ప్రైవేటు పాఠశాలల్లో చదువుకుంటున్నారు. ఈ క్రమంలో కమ్మర్ పల్లి నుంచి 13 మంది విద్యార్థులతో బయలుదేరిన ఆటో పట్టణ శివారు చికోడు వద్ద అదుపు తప్పి చెట్టుకు ఢీ కొట్టింది. ఈ ఘటనలో బాబు, సుదర్శన్, రోహిత్, యశ్వంత్‌తో పాటు మరో ముగ్గురికి తీవ్ర గాయాలైనాయి. మరో ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన ఏడుగురిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలతో బాధపడు తున్న 6 మంది విద్యార్థులను దుబ్బాకలోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం చోటు చేసుకుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. ఆయా పాఠశాలల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చజెప్పి శాంతింప చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు.

## హైదరాబాద్ నగరంలో
# మరో దారుణం

- మహిళపై దారుణంగా సామూహిక అత్యాచారం
- మహిళ ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్,నవంబర్5 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ నగరంలో మరో దారుణం జరిగిం. మరో మహిళ సామూహిక అత్యాచారానికి గుయ్యింది.పనికోసం వచ్చిన ఆ మహిళ మృగాళ్లను నమ్మి వెళ్లి అత్యాచారానికి గురయ్యింది. పొట్ట కూటి కోసం భవన పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఎప్పటిలాగే సోమవారం కూడా ఆ మహిళ పనికి వెళ్లింది. తిరిగి ఇంటికి వచ్చే సమయంలో అనుకోని ఆపద ఆమెను చుట్టుముట్టింది. ముగ్గురు వ్యక్తుల మాయ మాటలు చెప్పి పని ఉందని తమవెంట తీసుకుని వెళ్లారు. తీరా అక్కడికి తీసుకుని వెళ్లి సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. హైదరాబాద్‌లోని మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ దారుణం చోటు చేసుకుంది. ఓ కార్మికురాలిపై ముగ్గురు కామాంధులు దారుణంగా అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలు ఓ భవనంలో పని చేస్తోంది. ఉదయం పనికి వెళ్లిన మహిళ సాయంత్రం భవనంలో పని ముగించుకుని ఇంటికి బయలుదేరింది. హైటెక్ సిటీ క్రాస్ రోడ్డు వద్ద బస్సు కోసం మహిళ ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో ఎప్పటి నుంచో ఆమెపై కన్నేసిన ముగ్గురు కామాంధులు ఆటోలో ఆమె వద్దకు వచ్చారు. ఆమెకు మాయ మాటలు చెప్పి వాళ్లతో తీసుకెళ్లారు. ఆపై దారుణానికి పాల్పడ్డారు. తమ ఇంట్లో బట్టలు ఉతికే పని ఉందని మహిళకు చెప్పారు. దీంతో బట్టలు ఉతికితే డబ్బులు వస్తాయని ఆశ పడి వారిని నమ్మి వెళ్లింది. ముగ్గురు వ్యక్తులు ఆటోలో మహిళను మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తాము ఉంటున్న రూంకు తీసుకువచ్చారు. ఆపై మహిళపై అతి దారుణంగా అత్యాచారానికి పాల్పడ్డారు. కామాంధుల అఘాయిత్యంతో మహిళ గట్టిగా కేకలు వేసింది. దీంతో పక్కనే ఉన్న ఓ మహిళ అక్కడకు వచ్చి జరుగుతున్న దారుణాన్ని చూసి అవాక్కయ్యింది. అయితే మహిళ రావడాన్ని చూసిన ముగ్గురు వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. ఆపై బాధితురాలు తనకు జరిగిన అన్యాయం గురించి సదరు మహిళకు చెప్పి భోరున విలపించింది. దారుణాన్ని చూసిన సదరు మహిళ మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన మధురానగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధిత మహిళను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పరారైన ముగ్గురు వ్యక్తుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## కారు బీభత్సం: మహిళ మృతి

**సూర్యాపేట,నవంబర్5 (నినాదం న్యూస్) :** కారు బీభత్సం సృష్టించిన ఘటనలో ఓ మహిళ మృతి చెందింది. ఈ విషాద సంఘటన సూర్యాపేటలో చోటుచేసుకుంది. మంగళవారం మునగాల మండలం మాధవరం వద్ద వేగంగా దూసుకొచ్చిన ఓ కారు అదుపుతప్పి.. పాదచారులు, ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఓ మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు వెంటనే అంబులెన్స్ ద్వారా సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి క్షతగాత్రుల తరలించారు. సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించిన పోలీసులు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని చెప్పారు.

## ఇంటర్ పరీక్ష ఫీజుల తేదీ ప్రకటన

**హైదరాబాద్,నవంబర్5 (నినాదం న్యూస్) :** ఇంటర్ ఎగ్జామ్ ఫీజు తేదీలు షెడ్యూల్ వచ్చింది. ఈ నెల 6వ తేదీ నుంచి 26వ తేదీ వరకు విద్యార్థులు ఫీజు చెల్లించాలి. రూ. 100 ఆలస్య రుసుంతో నవంబర్ 27 నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు చెల్లించొచ్చు. రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 5 నుంచి 11 వరకు, రూ. 1000 ఆలస్య రుసుంతో డిసెంబర్ 12 నుంచి 18 వరకు, రూ. 2 వేల ఆలస్య రుసుంతో డిసెంబర్ 19 నుంచి 27 వరకు చెల్లించే అవకాశం కల్పించారు. ఫస్టియర్ జనరల్ కోర్సులకు రూ. 520, వొకేషనల్ కోర్సులకు రూ. 750, సెకండియర్ జనరల్ ఆర్ట్స్ కోర్సులకు రూ. 520, సైన్స్, వొకేషనల్ కోర్సులకు రూ. 750గా ఫీజు నిర్ధారించారు.




# ఎన్వీఎస్ ప్రభాకర్‌పై పరువు నష్టం కేసు

- నాంపల్లి కోర్టుకు హాజరైన దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్,నవంబర్5 (నినాదం న్యూస్) :** బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై ఏఐసీసీ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షి పరువు నష్టం కేసు దాఖలుచేశారు. ఈ కేసు కోసం మంగళవారం ఆమె నాంపల్లి క్రిమినల్ కోర్టుకు హాజరయ్యారు. బీజేపీ నేత ప్రభాకర్ చేసిన వ్యాఖ్యల విషయంలో ఆమె పరువునష్టం కేసు వేశారు. ఈ పిటిషన్ పై నాంపల్లి కోర్టు విచారణ జరుపుతోంది. ఈ నేపథ్యంలో దీపాదాస్ మున్షి కోర్టుకు హాజరయ్యారు.ఆమెకు మద్దతుగా కాంగ్రెస్ ఎంపీలు, మాజీ ఎంపీలు కార్యకర్తలు నాంపల్లి కోర్టుకు వచ్చారు. బీజేపీ నేత ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై దీపాదాస్ మున్షి పరువునష్టం కేసు వేయగా, ఈ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు విచారణ చేస్తోంది. అయితే పలుమార్లు కోర్టుకు బీజేపీ నేత ప్రభాకర్ గౌర్హాజరయ్యారు. ప్రభాకర్ చేసిన ఆరోపణలకు ఆధారాలతో కోర్టుకు హాజరవ్వాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయడంతో నాంపల్లి కోర్టులో బీజేపీ నేత ప్రభాకర్ హాజరయ్యారు. అయితే ఈకేసును డిసెంబర్ 5వ తేదీకి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. తెలంగాణ బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్ తనపై చేసిన అవినీతి ఆరోపణలపై ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. తాను 'క్విడ్ ప్రో కో'కు పాల్పడ్డానంటూ గతంలో ప్రభాకర్ చేసిన ఆరోపణలపై దీపాదాస్ మున్షీ పరువునష్టం దావా వేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్‌లో టికెట్ల కోసం పలువురు నేతలు ఆమెకు బెంజ్ కార్లు గిఫ్ట్‌గా ఇచ్చారంటూ ప్రభాకర్ చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి.

# కుటుంబ సర్వే నుంచి టీచర్లను మినహాయించండి

- విద్యాహక్కుచట్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వ నిర్ణయం
- సీఎం రేవంత్‌కు ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ

**హైదరాబాద్, నవంబర్5 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించాలని బిఆర్‌ఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు.రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సేవలను వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించడం విద్యాహక్కు చట్టం ఉల్లంఘన కిందకు వస్తుందని అన్నారు. 36,559 ఎస్జీటీలను, 3414 మంది ప్రధానోపాధ్యాయులను ఈ సర్వేలో భాగం చేస్తూ నవంబర్ 1వ తేదీన విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వులు నిబంధనలకు విరుద్ధం అన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకే పాఠశాలలు నిర్వహించాలనేది ఈ ఉత్తర్వుల సారాంశంగా కనిపిస్తున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు. విరీ పాలన పుణ్యమా అని ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న నమ్మకం రోజురోజుకీ దిగజారుతున్నది. విరీ నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాలు విద్యార్థులు, తల్లిదండ్రులకు తోడు ఉపాధ్యాయులకు శాపాలుగా మారుతున్నాయి. ఇప్పుడు కుటుంబ సర్వే పేరుతో టీచర్లు, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ, విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం, ఉపాధ్యాయులను జనాభా గణన లెక్కలు, ప్రకృతి వైపరీత్యాలలో సహాయ విధులు, పార్లమెంటు, రాష్ట్ర శాసన సభ, స్థానిక ప్రభుత్వాలకు జరిగే ఎన్నికలకు సంబంధించిన విధులకు మాత్రమే వినియోగించాలని స్పష్టం చేస్తుంది. ఇవి కాకుండా మరేఇతర పనులకు వినియోగించకూడదని విద్యా హక్కు చట్టం నిర్దేశిస్తుంది. ఈ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం కుల గణన కోసం ఉపాధ్యాయులను వినియోగించుకోవడం విద్యా హక్కు చట్ట ఉల్లంఘన కిందికి వస్తుందని హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వ బడులలో చదివే పిల్లల తల్లిదండ్రులు అత్యధిక శాతం కూలినాలి చేసుకునే వారే. అకస్మాత్తుగా ఒంటి పూట బడులు నడపడం వలన పిల్లలకే కాకుండా తల్లిదండ్రులకు కూడా ఇబ్బందులు ఉంటాయి. పిల్లల చదువులు కుంటుపడటంతో పాటు వారి భవిష్యత్తుపై ప్రభావం పడుతుంది. కాబట్టి, విద్యా హక్కు చట్టాన్ని దృష్టిలో ఉంచుకొని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు.

## ఆలుగడ్డ పొట్టును గీరి పారవేస్తున్నారా.. ఈ విషయం తెలుసుకోవాల్సిందే..!

చిన్నాపెద్దా అనే తేడా లేకుండా ఆలుగడ్డ కర్రీని అందరూ ఇష్టంగా తింటారు. ఇక ఆలూ ఫ్రై చేస్తే ఆ టేస్టే వేరు. ఆలూతో ఇంకా చాలా రకాల వంటలు చేయవచ్చు. అందరికీ ఎంతో ఇష్టమైన చిప్స్‌ను కూడా వీటితోనే తయారుచేస్తారు. ఆలుగడ్డలో చాలా పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఆలుగడ్డ పొట్టులో పోషకాలు మెండు. ఈ పోషకాలు మనకు అనారోగ్యాన్ని దరిచేరనివ్వవు. అయితే చాలా మంది ఆలూ తొక్కను తీసేసి వండుతారు. అయితే ఇలా చేయడం వల్ల పోషకాలు తొలగిపోతాయని నిపుణులు చెబుతున్నారు. ఆలుగడ్డ తొక్కపై మట్టి, దుమ్ము ఉంటాయని పొట్టు తీసేస్తుంటారు. వాస్తవానికి ఆలూను పొట్టుతో సహా తినాలి. పొట్టులో అనేక



విటమిన్‌లు, మినరల్స్ ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని ఇస్తాయి. ముఖ్యంగా ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. అంతేగాక ఆలుగడ్డ పొట్టులో పొటాషియం కూడా అధికంగా ఉంటుంది. ఇది హైబీపీని తగ్గిస్తుంది. నాడీ వ్యవస్థ పని తీరును చక్కబెడుతుంది. అంతేకాదు ఆలూ పొట్టులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా లభ్యమవుతాయి. ఇవి గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడుతాయి. ఆలూ పొట్టులోని పోషకాలతో ఆర్థరైటిస్, కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. అధిక బరువు సమస్య నుంచి బయటపడతారు. మెరిసే చర్మం మీ సొంతమవుతుంది. అందుకే ఇప్పటి నుంచైనా ఆలుగడ్డ తొక్క తీయకుండా వండుకోవడానికి ప్రయత్నించండి. లేదంటే విలువైన పోషకాలను కోల్పోతారు.

## తరచూ పచ్చికొబ్బరి తింటే అనారోగ్యాలు పారిపోతాయ్ తెలుసా..?

కొందరు పచ్చి కొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో వేసుకునే చట్నీగా, తీపి వంటకంగా పచ్చి కొబ్బరిని వినియోగిస్తుంటారు. చక్కెరగానీ, బెల్లంగానీ కలుపుకుని కూడా తింటుంటారు. అయితే కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరువు పెరుగుతామని ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. కానీ నిపుణులైతే పచ్చి కొబ్బరితో లాభాలే తప్ప నష్టాలు లేవని చెబుతున్నారు. పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమవుతాయంటున్నారు. పచ్చి కొబ్బరి యాంటీ బయోటిక్‌గా పని చేస్తుందని, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుందని అంటున్నారు. పచ్చి కొబ్బరితో ఉండే ఆ లాభాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

**పచ్చి కొబ్బరితో లాభాలు..**
రోగ నిరోధక శక్తి పచ్చి కొబ్బరిని వీలైనప్పుడల్లా తింటూ ఉంటే మనలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

**మంచి కొలెస్ట్రాల్**
పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడంవల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

**జీర్ణ శక్తి**
పచ్చి కొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దాంతో జీర్ణ సమస్యలు కూడా త్వరగా రావు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది.

**అదుపులో థైరాయిడ్**
చాలా మంది థైరాయిడ్ సమస్యతో బాధ పడుతూంటారు. ఇలాంటి వారికి పచ్చి కొబ్బరి బాగా సాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే పోషకాలు థైరాయిడ్ ను తగ్గిస్తాయి.

**మెదడు ఆరోగ్యం**
తరచూ పచ్చి కొబ్బరి తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా పని చేస్తుంది. అల్జీ మర్స్ లాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

**పిల్లల ఎదుగుదలకు**
ఎదిగే పిల్లలకు పచ్చి కొబ్బరి చాలా మేలు చేస్తుంది. పచ్చి కొబ్బరిలో వారికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దాంతో పిల్లల్లో ఎదుగుదల చక్కగా ఉంటుంది.


# ఆ లేఖ రాసింది ఎవరూ?

**- వైసీపీ నాయకుల పనే : టీడీపీ ఆరోపణలు**

**- విజయమ్మ సంతకం ఫోర్జరీ చేసి పోస్టు చేశారని టీడీపీ అనుమానాలు**

**అమరావతి, నవంబర్ 05 (నినాదం న్యూస్) :**
కారు ప్రమాదంపై వివరణ ఇస్తూ వైఎస్ విజయమ్మ రాసినట్లుగా ఒక లేఖను ఇటీవల వైసీపీ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేసింది. రాజకీయ లబ్ధి కోసం తన కుమారుడు జగన్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆ లేఖలో ఉంది. అయితే ఆ లేఖ రాసింది విజయమ్మ కాదని.. ఆమె సంతకాన్ని ఫోర్జరీ చేశారని టీడీపీ ఆరోపించింది. కొద్దిరోజుల క్రితం షర్మిల రిలీజ్ చేసిన లేఖలో విజయమ్మ సంతకానికి.. వైసీపీ విడుదల చేసిన లేఖలో ఉన్న సంతకానికి పొంతన కుదరలేదు. దీంతో టీడీపీ పలు అనుమానాలను లేవనెత్తింది. తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని విజయమ్మ చెప్పడంతో వైసీపీ ఇటీవల పోస్టు చేసిన లేఖను కూడా డిలీట్ చేసిందని టీడీపీ తెలిపింది. ఈ ఫోర్జరీ లేఖపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సైకో జగన్ తన నీచనికృష్ట బుద్ధితో ఏకంగా తల్లి సంతకాన్నే ఫోర్జరీ చేశారని టీడీపీ విమర్శించింది.

ఏకంగా తల్లి సంతకం ఫోర్జరీ చేసిన సైకో నీ బతుకు మొత్తం ఇలాంటి కల్తీ పనులేనా అని మండిపడిరది. ఇలాంటి సంతకాలు ఫోర్జరీ చేసి, చెల్లి ఆస్తులు కొట్టేశావా అని జగన్‌ను నిలదీసింది. ఇలాంటి సంతకాలు ఫోర్జరీ చేసి, బాబాయ్‌ను వేసేసి లెటర్ రాయించావా? అని ప్రశ్నించింది. ఇలా సంతకాలు ఫోర్జరీ చేసే, తల్లిపై ఎన్‌సీఎల్‌టీలో కేసులు వేశావా? అని ప్రశ్నించింది.
విజయమ్మ రాసిందని పేర్కొంటూ వైసీపీ పోస్టు చేసిన



లేఖలో ఏమున్నదంటే..

గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం నన్ను తీవ్రంగా కలచి వేస్తోంది. కొంతమంది సోషల్ మీడియాలో లేనిపోని అసత్య కథనాలు ప్రచారం చేయడం చూస్తుంటే నాకు తీవ్ర మానసిక వేదన కలుగుతోంది. నన్ను అడ్డం పెట్టుకుని చేస్తున్న నీచ నికృష్ట రాజకీయాలకు ఖండిరచకపోతే ప్రజలు నిజం అని నమ్మే ప్రమాదం ఉంది. వాస్తవాలను, కొంత మంది దుర్మార్గపు ఉద్దేశాలను రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలనే నేను ఈ వివరణ రాస్తున్నాను. రెండు రోజుల కిందట నా కారుకు ప్రమాదం జరిగిందని సోషల్ మీడియాలో ప్రచారం మొదలుపెట్టారు. గతంలో ఎప్పుడో జరిగిన నా కారు ప్రమాదాన్ని నా కుమారుడి పై పెట్టి దుష్ప్రచారం చెయ్యడం అత్యంత జుగుప్సాకరం. రాజకీయంగా లబ్ధి పొందాలనే ఈ ప్రయత్నం అత్యంత దర్మార్గం. అమెరికాలో ఉన్న నా మనవడి దగ్గరకు వెళితే దాన్ని కూడా తప్పుగా చిత్రికరించి భయపడి నేను విదేశాలకు వెళ్ళిపోయినట్లు దుష్ప్రచారం చెయ్యడం అత్యంత నీతిమాలిన చర్య. రాజకీయ ప్రయోజనాల కోసం ఇంతగా దిగజారి ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ఇలా దుష్ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించాలనే విధానం ఏమాత్రం సమర్ధనీయం కాదు. ఈ నీచ సంస్కృతిని ఎటువంటి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. ఇకముందు ఇటువంటి దుష్ప్రచారాలను, వ్యక్తిత్వహనన వైఖరిని ఆపితే మంచిది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా ఈ వికృత చేష్టలను గమనిస్తూనే ఉన్నారు. సరైన సమయంలో సరైన విధంగా బుద్ధి చెబుతారు. ఇక పై ఇటువంటి లేనిపోని అసత్యాలను ప్రచారం చేస్తే నేను చూస్తూ ఊరుకోదలచుకోలేదు.

## రోడ్లను హేమమాలినీ బుగ్గల్లా నున్నగా చేస్తా..!

**- హేమ మాలినీపై ఎమ్మెల్యే నరేష్ బల్యాన్ వివాదాస్పద వ్యాఖ్యలు**



**అమరావతి, నవంబర్ 05 (నినాదం న్యూస్) :**
డ్రీమ్ గర్ల్, ఎంపీ హేమ మాలినీపై ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఎమ్మెల్యే నరేష్ బల్యాన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ నగర్ రోడ్లను హేమ మాలినీ బుగ్గల్లా నున్నగా చేస్తానంటూ వ్యాఖ్యానించారు. 'ఉత్తమ్ నగర్ రోడ్లను హేమ మాలినీ బుగ్గల్లా సన్నగా చేస్తాను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దుమారం రేపుతున్నాయి.
ఆప్ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఢల్లీ బీజేపీ అధికార ప్రతినిధి ప్రవీణ్ శంకర్ కపూర్ ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిరచారు. ఆయన వ్యాఖ్యలు మహిళలను అగౌరవపరిచేలా, స్థానిక సమాజాన్ని అవమానించేలా ఉన్నాయన్నారు. ఓ మహిళను అగౌరవపరిచేలా మాట్లాడిన ఎమ్మెల్యేపై తగిన చర్యలు తీసుకోవాలంటూ ఆప్ సుప్రిమో అరవింద్ కేజ్రీవాల్‌ను డిమాండ్ చేశారు. మరోవైపు ఆప్ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై పలువురు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కాగా, రాజకీయ నేతలు హేమ మాలినీపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలో మహారాష్ట్ర మంత్రి ఒకరు ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. జల్గావ్ జిల్లాలోని తన నియోజకవర్గంలో రోడ్లను ప్రముఖ నటి హేమ మాలినీ బుగ్గలతో పోల్చారు. ఆ రోడ్లను ఎంత బాగా అభివృద్ధి చేశానో విపక్ష నేతలు వచ్చి చూడాలని సవాల్ విసిరారు. అవి హేమ మాలినీ బుగ్గల్లా నున్నగా ఉన్నాయంటూ వ్యాఖ్యానించారు.

## పోలీసుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**- శాంతిభద్రతల పరిరక్షణలో కటువుగా ఉండాల్సిందే**

**- హోంమంత్రి అనిత స్పష్టీకరణ**

**అనంతపురం, నవంబర్ 05 (నినాదం న్యూస్) :**



వైకాపా హయాంలో జరిగిన అరాచకాలను సరిదిద్దడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు హోం మంత్రి అనిత తెలిపారు. వైకాపా సైకో బ్యాచ్ అసత్యాలను ప్రచారం చేస్తూ.. ప్రజలను భయపెడుతుంటే.. జగన్ సూక్తులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. అనంతపురం పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన డీఎస్పీల పాసింగ్ ఔట్ పరేడ్‌కు అనిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. పోలీసుల సంక్షేమంతోపాటు వారికి మౌలిక సదుపాయాల కల్పన దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులను సమాయత్తం చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ఏవిరీ జరగకపోయినా.. ఏదేదో జరిగిపోయిందని దుష్ప్రచారం చేస్తూ ప్రజలను వైకాపా సైకోలు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ ఇంటి భద్రత కోసం రూ.12 కోట్లు ఖర్చు చేశారు. వైకాపా ఐదేళ్ల పాలనలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులకు వైకాపా దుష్టపాలన పాపాలే కారణం. శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. పోలీసు వ్యవస్థను పటిష్ఠం చేస్తాం. పోలీసులకు మౌలిక సదుపాయాలను కల్పించి, సాంకేతికంగా పోలీసు వ్యవస్థను బలోపేతం చేస్తామని అనిత స్పష్టం చేశారు.

## మార్పులకు అనుగుణంగా రైతులను ప్రోత్సహిస్తున్నాం

**- ఎంపీ కేశినేని శివనాథ్**

**అమరావతి, నవంబర్ 05 (నినాదం న్యూస్) :**
వ్యవసాయపరంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులను ప్రోత్సహిస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. డ్రోన్లను ఉపయోగించి వ్యవసాయ పద్ధతులు అవలంబించేలా శిక్షణ ఇస్తామని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన చెప్పారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధిపై ఎంపీ కేశినేని అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఈరోజు సమీక్షలో అనేక అంశాలపై చర్చించామని.. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. అన్ని పీహెచ్.సి సెంటర్లో అవసరమైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని పీహెచ్‌సీ సెంటర్లను పూర్తిగా ఆధునీకరిస్తామని వెల్లడిరచారు. దీనిపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌తో కూడా ఇప్పటికే మాట్లాడి నిధుల అంశాలను కూడా ప్రస్తావించామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కూడా కలిసి అన్నీ వివరిస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చూస్తామని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాలు అనేకం అద్దె భవనాలు ఉన్నాయని.. వాటికి సొంతభవనాలు అవసరం ఉందన్నారు. మారుమూల గ్రామాల్లో కూడా తాగునీటి అవసరాలు తీర్చే విధంగా ప్రత్యక్ష చర్యలు చేపడతామన్నారు. ప్రతి పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తామన్నారు. ప్రతి స్కూల్లో



ఆట స్థలం ఉండాలని భావిస్తున్నామని.. దానికి తగ్గట్టు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రూరల్ డెవలప్మెంట్‌లో కూడా ఎన్నో పథకాలు అమలులో ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ ద్వారా బ్యాంకు నుంచి రుణాలు కూడా అందించేలా చేస్తామన్నారు. వచ్చే రెండు సంవత్సరాల్లో అమరావతి అభివృద్ధిని అందరూ చూస్తారని తెలిపారు. వచ్చే రెండేళ్లలో ఎన్టీఆర్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి కూడా చూస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు కూడా గ్రామీణ ప్రాంత ప్రజలకు వర్తింపజేసి ఆర్థిక పురోగతి సాధించేలా చూస్తామన్నారు. వరదల సమయంలో అందరూ కలిసి కట్టుగా పని చేశారని.. ఇదే విధంగా జిల్లా అభివృద్ధిలో అందరూ సమన్వయంతో పని చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు.

## ఎన్ని జరుగుతున్నా కూటమి ప్రభుత్వం దున్నమీద వానపడ్డట్లుంటుంది

**వైసీపీ అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**అమరావతి, నవంబర్ 05 (నినాదం న్యూస్) :**
ఏపీలో జరుగుతున్న అత్యాచారాలు, హత్యలపై కూటమి ప్రభుత్వం మౌనం దున్నపోతు మీద వాన పడ్డట్లుందని వైసీపీ అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు వంద మంది మహిళలు,బాలికలు, చిన్నారులపై దౌర్జన్యాలు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్క సంఘటన జరిగిన రోజే తీవ్రంగా ప్రతిస్పందించనట్లయితే వంద ఘటనలు జరిగేవి కావని ఆరోపించారు. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు మాటలకు మాత్రమే పరిమితమయ్యారని విమర్శించారు. ప్రతిరోజు జగన్‌ను దూషించడమే తప్ప, టీడీపీ రాష్ట్రానికి ఎలాంటి మేలు చేయడం లేదని అన్నారు. ఏపీ హోంమంత్రి శాంతి భద్రతల విషయంలో విఫలమైందని అంగీకరిస్తూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరోక్షంగా ఒప్పుకున్నారని పేర్కొన్నారు. శాంతి భదత్రల్లో విఫలం చెందడం వల్ల ప్రభుత్వం నుంచి వైదొలగాలనిడిమాండ్ చేశారు. పోలీసులకు స్వేచ్ఛ ఇవ్వకుండా నిందలు వేయడం సబబుకాదని సూచించారు. దిశా చట్టాన్ని అమలు చేసి నేరస్థులకు కఠిన శిక్షలు వేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలని కోరారు.

# పోలీసుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## శాంతిభద్రతల పరిరక్షణలో కటువుగా ఉండాల్సిందే హోంమంత్రి అనిత స్పష్టీకరణ





**అనంతపురం, నవంబర్ 05 (నినాదం న్యూస్) :** వైకాపా హయాంలో జరిగిన అరాచకాలను సరిదిద్దడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు హోం మంత్రి అనిత తెలిపారు. వైకాపా సైకో బ్యాచ్ అసత్యాలను ప్రచారం చేస్తూ.. ప్రజలను భయపెడుతుంటే.. జగన్ సూక్తులు చెప్పడం హాస్యాస్పదమన్నారు. అనంతపురం పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన డీఎస్పీల పాసింగ్ ఔట్ పరేడ్‌కు అనిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. పోలీసుల సంక్షేమంతోపాటు వారికి మౌలిక సదుపాయాల కల్పన దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులను సమాయత్తం చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ఏవిరీ జరగకపోయినా.. ఏదేదో జరిగిపోయిందని దుష్ప్రచారం చేస్తూ ప్రజలను వైకాపా సైకోలు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ ఇంటి భద్రత కోసం రూ.12 కోట్లు ఖర్చు చేశారు. వైకాపా ఐదేళ్ల పాలనలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులకు వైకాపా దుష్టపాలన పాపాలే కారణం. శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. పోలీసు వ్యవస్థను పటిష్ఠం చేస్తాం. పోలీసులకు మౌలిక సదుపాయాలను కల్పించి, సాంకేతికంగా పోలీసు వ్యవస్థను బలోపేతం చేస్తామని అనిత స్పష్టం చేశారు.



# కార్తీక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన టీటీడీ ఈవో



**తిరుపతి, నవంబర్ 05 (నినాదం న్యూస్) :**

తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయంలో నవంబరు 28 నుంచి డిసెంబరు 6వ తేదీ జరుగనున్న కార్తీక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టీటీడీ ఈవో జె.శ్యామలరావు ఆవిష్కరించారు. ఈవో మాట్లాడుతూ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్స వాలు నవంబరు 28వ తేదీ ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయన్నారు. డిసెంబరు 2వ తేదీ గజవాహనం, 3న బంగారు రథం, 5న రథోత్సవం, 6వ పంచమితీర్థాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ప్రతిరోజూ రాత్రి ఆయా వాహనాలపై స్వామివారు మాడ వీధుల్లో ఊరేగుతారని వెల్లడిరచారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవోలు గోవింద రాజన్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో వైసీపీకి బిగ్ షాక్

**- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ వైసీపీకి రాజీనామా**

**అమరావతి, నవంబర్ 05 (నినాదం న్యూస్) :**

ఏపీ సీఎం చంద్రబాబు నియోజకవర్గమైన కుప్పంలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ వైసీపీకి రాజీనామా చేశారు. పార్టీతో పాటు మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేశారు. చైర్మన్ పదవికి రాజీనామా చేసిన లేఖను కుప్పం మున్సిపల్ కమిషనర్‌కు పంపించారు. అనంతరం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమక్షంలో పచ్చ కండువా కప్పుకున్నారు.

# పిన్నెల్లి బెయిల్ షరతులు సడలింపు

**అమరావతి, నవంబర్ 05 (నినాదం న్యూస్) :** ఎన్నికలప్పుడు వైసిపి నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై నమోదైన కేసులో బెయిల్ మంజూరు సమయంలో కోర్టు విధించిన షరతులను మంగళవారం హైకోర్టు సడలించింది. వారంలో ఒకరోజు కేసు దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాలన్న షరతును సడలించింది. దర్యాప్తు అధికారి కోరినప్పుడు హాజరుకావాలని పిన్నెల్లిని ఆదేశించింది. సరెండర్ చేసిన పాస్ పోర్టును తిరిగి పిటిషనర్ పిన్నెల్లికి అప్పగించాలని కింది కోర్టు మేజిస్ట్రేట్‌కు ఉత్తర్వులు జారీ చేసింది. మేజిస్ట్రేట్ కోరినప్పుడు పాస్ పోర్టును తిరిగి డిపాజిట్ చేస్తామని పిన్నెల్లి హామీ ఇవ్వాలంది. రూ.10 వేల వ్యక్తిగత పూచికత్తు సమర్పించాలని కూడా ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. మే 13న పోలింగ్ కేంద్రంలో ఇవిఎం, వివి ప్యాట్లను పిన్నెల్లి ధ్వంసం చేస్తుంటే అడ్డుకోబోయిన టిడిపి ఏజెంట్ శేషగిరిరావుపై దాడి, నాగశిరోమణి అనే మహిళ పట్ల అనుచితంగా ధూషించారంటూ రెంటచింతల పోలీసులు పిన్నెల్లి ఇతరులపై హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. అదేవిధంగా పిన్నెల్లి కారంపూడిలో దాడులకు పాల్పడుతుంటే అడ్డుకున్న సిఐ నారాయణ స్వామిపై దాడి చేశారనే కేసు కూడా ఉంది. ఈ కేసుల్లో హైకోర్టు గతంలో షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కుమారుడు చదువుకొనేందుకు సింగపూర్ వెళ్తున్నందున షరతులు సడలించాలని, పాస్‌పోర్టు ఇప్పించాలని పిన్నెల్లి దాఖలు చేసిన కేసుల్లో హైకోర్టు పైవిధంగా తీర్పు చెప్పింది.



# పులస చేపపై పరిశోధన


**- అనేక పోషకాలు- డయాబెటిక్ వ్యాధిగ్రస్తులకు ఔషధం**

**- నాగార్జున వర్సిటీ ప్రొఫెసర్ పివి కృష్ణకు పేటెంట్**

**(గుంటూరు జిల్లా), నవంబర్ 05 (నినాదం న్యూస్) :** గోదావరిలో లభించే పులస చేపలో ఉండే పోషక పదార్థాలపై చేసిన పరిశోధనలకుగానూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి.వి.కృష్ణ పేటెంట్ హక్కు లభించింది. ఈ మేరకు చెన్నైలోని భారత ప్రభుత్వ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ పేటెంట్ కార్యాలయం నుంచి ఆయనకు ధ్రువపత్రం అందింది. ఈ సందర్భంగా వర్సిటీలో పి.వి కృష్ణను ఉపకులపతి ఆచార్య కె. గంగాధరరావు సన్మానం చేశారు. ఇటువంటి పరిశోధనలు నిరంతరం కొనసాగించి యూనివర్సిటీ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని ఉపకులపతి కోరారు. కృష్ణ మాట్లాడుతూ.. పులస చేపలో ప్రొటీన్లు, సాచ్యూరేటెడ్, అన్సాచ్యూరేటెడ్ ఆమ్లాలతో అతి ముఖ్యమైన డోకోసహెక్సయినోయిక్ (డిహెచ్ఎ), ఐకోసపెంటయినోయిక్ (ఇపిఎ) ఆమ్లాల మీద పరిశోధన చేసినట్లు తెలిపారు. పులస చేప బంగాళాఖాతం నుంచి గౌతమి, వశిష్ట పాయల ద్వారా గోదావరిలో ప్రవేశించి ధవళేశ్వరం చేరుకుంటుందన్నారు. ఇక్కడ ఈ చేప తన రంగు మార్చుకుని తెల్లగా ప్రకాశిస్తుందని, తరువాత అనేక పోషక విలువలతో కూడిన మార్పులు చెందుతుందని తెలిపారు. డయాబెటిక్ వ్యాధిగ్రస్తులకు ఈ చేప ఒక ఔషధంగా పనిచేస్తుందని, ఎలుకల మీద చేసిన పరిశోధనల్లో ఈ విషయం తేలిందన్నారు. ప్రస్తుతం ఉన్న కాలుష్యం వల్ల గోదావరి నది ముఖద్వారంలో వీటి సంఖ్య క్రమంగా తగ్గిపోతుందని, ఇన్ని ఔషధ గుణాలున్న ఈ చేపను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఆచార్య కె రత్న షీలామణి మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా 130 దేశ, విదేశీ జర్నల్స్‌లో పివి కృష్ణ పరిశోధనలు ప్రచురించారని తెలిపారు. ఆయన పర్యవేక్షణ లో ఆక్వా, ఫిషరీసైన్స్ మీద పరిశోధన చేసిన 33 మంది విద్యార్థులు పిహెచ్‌డి పూర్తి చేశారు.



# దువ్వాడ శ్రీనివాస్‌కు మాధురి మరిచిపోలేని గిఫ్ట్





**అమరావతి, నవంబర్ 05 (నినాదం న్యూస్) :**

ఇటీవల దువ్వాడ శ్రీనివాస్ బర్త్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనకు మాధురి మరిచిపోలేని గిఫ్ట్ ఇచ్చింది. తాజాగా దువ్వాడ శ్రీనివాస్ తన అనుచరులు, సన్నిహితుల మధ్యలో బర్త్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దివ్వెల మాధురి సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చింది. ఒక ఖరీదైన వాచీని కొని దువ్వాడకు ప్రేమ కానుకగా అందజేసింది. దీనికి సంబంధించిన వీడియోను మాధురి సోషల్‌మీడియాలో పోస్టు చేసింది. ఇది కాస్త నెట్టింట వైరల్‌గా మారింది. దువ్వాడకు ప్రజెంట్ చేసిన వాచీ స్విట్జర్లాండ్‌కు చెందిన రాడో కంపెనీది.. దీని విలువ రూ.2లక్షలకు పైగానే ఉండొచ్చని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.

# యోగా, మెడిటేషన్ విద్యార్థులకు జ్ఞాపకశక్తిని పెంచుతుంది...!

**చౌటుప్పల్. నవంబర్ 5(నినాదం న్యూస్ ):** ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగను పాటించడం వల్ల సమతూల్యత సాధించి సంపూర్ణ ఆరోగ్యంగా కొనసాగుతారని హైదరాబాద్ జిల్లా ఎంజెపిటి అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ లింగయ్య అన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో భావతీత ధ్యానాన్ని శాస్త్రీయ పరిశోధన -ట్రాన్స్ సెన్ డెంటల్ మెడిటేషన్ టి యం పై వ్యాయమ ఉపాధ్యాయులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని మహర్షి వేదిక్ యూనివర్సిటీ హాలండ్ వారి ఆధ్వర్యంలో పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏ.జి.ఓ లింగయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని నిర్ధారించడానికి యోగ ఉపయోగపడుతుందన్నారు.




యోగా విద్యార్థులకు వారి మానసిక శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణ, మరింత మేలుకువగా ఉండటానికి యోగ, మెడిటేషన్ ఉపయోగకరమన్నారు. యోగ విద్యార్థులలోని జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందన్నారు. యోగను క్రమం తప్పకుండా అభ్యసించే విద్యార్థులు ఒత్తిడికి దూరంగా ఉంటూ ఎక్కువ ఏకాగ్రతతో భావాలను అర్థం చేసుకుంటారని, యోగను, మెడిటేషన్ను నేర్పిస్తూ శక్తివంతమైన విద్యార్థులుగా తయారు చేయడానికి పాఠశాలలోని పి.ఈ.టి లు కృషి చేయాలన్నారు. అనంతరం టీం లీడర్ ఎన్ వెంకట్రెడ్డి మాట్లాడుతూ.. సమర్థవంతంగా శిక్షణ తీసుకున్న పాఠశాల పీఈటీలు ప్రతిరోజు తమ పాఠశాలలోని విద్యార్థులకు క్రమం తప్పకుండా యోగాను నేర్పించాలని కోరారు. యోగాభ్యాసం ఆందోళన ఒత్తిడిని గణనీయంగా తగ్గిస్తుందన్నారు. యోగ, మెడిటేషన్ మానసిక స్పష్టత, విశ్రాంతిని సాధించడంలో విద్యార్థులకు సహాయ పడుతుందన్నారు. పరీక్షల సమయంలో యోగాను అభ్యసించడం వలన వారు ఉత్తమ ఫలితాలను సాధించడానికి సహాయపడుతుందన్నారు. యోగ వ్యాయమాలు శక్తి స్థాయిలను పెంచుతూ, మెరుగైన శ్వాసకోశ, హృదయనాళ పనితీరుతో సహా మొత్తం శారీరకారోగ్యాన్ని మెరుగుపరుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కుందూరు నారాయణరెడ్డి, మహర్షి వేదిక్ యూనివర్సిటి టీం లీడర్ ఎన్ వెంకట్రెడ్డి, ఇందిరా, ఆర్ శ్రీనివాస్, కౌసల్య, కరుణశ్రీ, ఫిజికల్ డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపంతో యువకుని ఆత్మహత్య

**కోదాడ( రూరల్), నవంబర్ 5 (నినాదం న్యూస్):**తమ చెల్లిని ప్రేమ పేరుతో నివేదిస్తున్నాడంటూ ఒక యువకులపై కొద్ది మంది యువకులు దాడి చేసిన నేపథ్యంలో సదరు యువకుడు మనస్థాపనతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోదాడ మండల పరిధిలోని కూచిపూడి తండాలో మంగళవారం చోటుచేసుకుంది రూరల్ ఎస్సై అనిల్ కుమార్ తెలిపిన ప్రకారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ 24 కోదాడ పట్టణంలో పూల దుకాణంలో పనిచేస్తున్నట్లు తెలిపారు



సోమవారం రాత్రి పట్టణానికి చెందిన పవన్ నందు సిద్దు నవీన్ తండాకు చెందిన సాయి పూల దుకాణ వద్దకు వచ్చి పవన్ చెల్లెల్ని ప్రేమ పేరుతో వేధిస్తున్నావని తనతో మాట్లాడాలంటూ తీసుకువెళ్లి హుజూర్నగర్ రోడ్ లోని ఫ్లైఓవర్ వద్ద శ్రీనివాస్ పై దాడి చేసినట్లు తెలిపారు ఇంటికి వెళ్లిన శ్రీనివాస్ తనపై వచ్చిన అపనిందతో మనస్థాపం చెంది ఇంటిలో ఉన్న పురుగుల మందు సేవించి సేవించినట్లు తెలిపారు కుటుంబ సభ్యులు గమనించి కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఆయన తెలిపారు మృతుని తల్లి తేజావత్ లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే పాడి



**జమ్మికుంట, నవంబర్ 5 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన మాజీ టిఆర్ఎస్ సర్పంచ్ బొజ్జం తిరుపతిరెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన అనంతరం, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంలో, బాధితుడి చికిత్స ఖర్చుల కోసం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన ఎమ్మెల్యే జీతం నుండి రూ. 1 లక్ష సహాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలుస్తూ, ఎల్లప్పుడూ సేవకు సిద్ధంగా ఉంటున్న కౌశిక్ రెడ్డి ని పలువురు అభినందిస్తున్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజాసేవలో మార్గ దర్శకుడి గా నిలుస్తున్న ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో మాచనపల్లి మాజీ సర్పంచ్ పార్లపల్లి రమేష్ ఇల్లంతకుంట మండల టిఆర్ఎస్ నాయకులు సరిగోమ్ముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## పేకాట స్థావరంపై

# పోలీసుల మెరుపు దాడి

**-5 గురు పేకాటరాయుళ్ల అరెస్ట్, ముగ్గురు పరారీ**
**నగదు 30,680 పట్టివేత**
**4 మొబైల్ ఫోన్స్ స్వాధీనం**
**-చట్టా వ్యతిరేక పనులు చేస్తే సహించేది లేదు**
**జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి**



**జమ్మికుంట,నవంబర్ 5, (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్ట ణంలోని నాని మొబైల్ షాప్ పక్కన గల కత్మండీ శ్రీనివాస్ ఇంట్లో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమా చారం మేరకు పేకాట స్థావరం పై జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి పోలీసు సిబ్బంది తో వెళ్లగా అక్కడ ఐదుగురు పేకాట ఆడుతూ పట్టుబడి నట్లు తెలిపారు.. ఈ సందర్భంగా సీఐ వరగంటి రవి మాట్లాడుతూ పేకాట స్థావరం లో మొత్తం ఎనిమిది మంది ఉండగా కాట్మండి శ్రీనివాస్, మర్రి తిరుపతి, గజ్జెల్లి శ్రీనివాస్, బొమ్మరి ఆనంద్ బాబు, మహేష్ ఐదుగురు పట్టుపడ్డారని మిగిలిన ముగ్గురు శ్రీరామ్ రెడ్డి, సతీష్, గజ్జి గోపి ఇంటి వెనుక నుండి తప్పించుకున్నారని తెలిపారు.. పేకాట స్థావరంలో నగదు 30 వేల 680 రూపాయలు 4 మొబైల్ ఫోన్లో స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.. జమ్మి కుంట మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జమ్మికుంట పట్టణ సిఐ రవి హెచ్చ రించారు...

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



**తుంగతుర్తి,నవంబర్ 5(నినాదం న్యూస్):** విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన సంఘటన నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆకుల నాగయ్య రోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలం వద్ద పశువుల మేపుతుండగా ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ తీగలు తగిలి కాడి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది.మృతి చెందిన ఎద్దు విలువ సుమారు 90000 ఉంటుందనీ అంచనా.వ్యవసాయ అరక ఎద్దు మృతి చెందడంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపించారు.ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూమిని నిరుపేద గిరిజనులకు పంపిణీ చేయాలి



**కోదాడ(అనంతగిరి)నవంబర్ 5, (నినాదం న్యూస్):**అనంతగిరి మండలం అజ్మీర తండ గ్రామంలో సర్వేనెంబర్ 50 లోఉన్న రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకి గురైందని, ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని తండా గ్రామ నిరుపేద గిరిజనులకు పంపిణీ చేయాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బాణావత్ కాంతారావు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి వినతిపత్రం అందజేశారు..

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై ఐలయ్య



**తుంగతుర్తి,నవంబర్5(నినాదం న్యూస్):** ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నాగారం ఎస్సై ఐలయ్య అన్నారు.మంగళవారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చే మెసేజ్ లను లింకులను ఓపెన్ చేయొద్దని సూచించారు.ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీలు చెప్పమని అడిగితే పూర్తి సమాచారం ఇవ్వాలని అడిగి తర్వాతే సమాచారం అందించాలని కోరారు.ఆయన వెంట కానిస్టేబుల్స్ రవీందర్,నారాయణరెడ్డి,రమణ తదితరులు ఉన్నారు.

## నడిచే విజ్ఞాన సర్వస్వం కపిలవాయి లింగమూర్తి

## నవంబర్ 6... కవి కేసరి వర్ధంతి

కపిలవాయి లింగమూర్తి (మార్చి 31, 1928 నవంబర్ 6, 2018) పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత, సాహితీ పరిశోధకుడు. పద్య రచనతో ఆయన ప్రస్థానం ఆరంభమైనా కథా రచన, విమర్శ ప్రక్రియతో వెలుగులోకి వచ్చారు. జానపద సాహిత్యం, పాలమూరు జిల్లా లోని దేవాలయాలపై విస్తృత పరిశోధనలు చేశాడు. 70 కి పైగా పుస్తకాలు రచించాడు. ఈయనకు కవి కేసరి అనే బిరుదు ఉంది. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తెలుగు విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేటు అందుకున్న తొలివ్యక్తి కపిలవాయి లింగమూర్తి. ఆయన అచ్చంపేట తాలుకా, బల్మూర్ మండలం, జినుకుంటలో మాణిక్యమ్మ, వెంకటాచలం దంపతులకు మార్చి 31, 1928కు సరియైన ప్రభవ నామ సంవత్సరం మాఘ శుద్ధ నవమి నాడు జన్మించారు. ఆయనకు రెండున్నరేళ్ళ వయసులో తండ్రి మృతి చెందడంతో మేనమామ పెద లక్ష్మయ్య దగ్గర పెరిగారు. పాఠశాల విద్యను ఉర్దూ మాధ్యమంలో పూర్తి చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్ పరీక్షలు రాసి తెలుగులో విశారద ప్రమాణ పత్రాన్ని సంపాదించారు. అనంతరం ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి ఎం.ఏ. (తెలుగు) పట్టా పొంది 1954లో నాగర్‌కర్నూల్ జాతీయోద్యమ పాఠశాలలో తెలుగు పండితునిగా చేరారు. ఆ తర్వాత 1972 లో పాలెం శ్రీవేంకటేశ్వర ప్రాచ్య డిగ్రీ కళాశాలలో ఉపన్యాసకుడుగా చేరి దశాబ్దం పాటు సేవలందించి 1983లో ఉద్యోగ విరమణ పొందారు. లింగమూర్తి నడిచే విజ్ఞాన సర్వస్వంగా పేరుపొందారు. పలుగ్రంథాలు, పరిశోధనలు రచించి సాహితీవేత్తగా పేరుపొందాడు. కపిలవాయికి తెలుగు విశ్వవిద్యాలయం 26.8.2014 న గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. 30.08.2014 రోజున విశ్వవిద్యాలయం 13వ స్నాత కోత్సవంలో చాన్స్‌లర్, రాష్ట్ర గవర్నర్ నరసింహన్ ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను అందించారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగు యూనివర్సిటీ నుంచి తొలి గౌరవ డాక్టరేట్ పొందిన వ్యక్తిగా కపిలవాయికి ఈ ఘనత దక్కింది. 1954 నుంచి 1983లో పదవీ విరమణ పొందే వరకు నాగర్‌కర్నూల్ లోని జాతీయోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేసి, అక్కడే స్థిరపడ్డారు. అనేక స్థలచరిత్రలు, దేవాలయాల కథలకు ఆయన ప్రాణంపోశారు. మొత్తం 70 రచనలు ముద్రితమయ్యాయి. 11రచనలు ద్విముద్రితాలు, 25 రచనలు ముద్రించాల్సి ఉంది.

# నగర అభివృద్ధి పై బండి, పొన్నం చొరవ చూపాలి

**నగర ప్రజలు చీకట్లో మగ్గుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి - బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్**




**కరీంనగర్, నవంబర్ 5(నినాదం న్యూస్):** కరీంనగర్ అభివృద్ధికి నిధులుకేటాయించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని మండి పడ్డ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ 37 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరి శంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలల కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ చీకటి నగరంగా మారిందని ధ్వజంమెత్తరు. నగర ప్రజలను ఇబ్బందులు పెట్టి సంతోషపడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమా ప్రజలకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. కరీంనగర్ అభివృద్ధిపై అటు కేంద్ర మంత్రి బండి. ఇటు రాష్ట్ర మంత్రి పొన్నం చొరవ చూపాలి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం.వినాయక చవితి, దసరా, దీపావళి పండుగలను గొప్పగా నిర్వహించింది. కాంగ్రెస్ పాలనలో పండుగల ప్రభావం లేకుండా పోయింది దీపావళి పండుగ వేళ దక్షిణ భారతదేశంలో 2వ దైన తీగెల వంతెన చీకట్లో మగ్గిపోయింది. తీగల వంతెన పై ఉన్న ఎల్ఈడీ లైట్లు రోడ్డుకు ఇరువైపులా ఉన్న లైట్లు చెడిపోతే పట్టించుకునే వారు లేకుండా పోయారని వాపోయారు.ఎన్టీఆర్ విగ్రహం నుండి ఒద్యారం వరకు ఏర్పాటు చేసిన లైట్లలో సగం వెలగడం లేదు ఆహ్లాదకరమైన వాతావరణం కోసం నగరంలో 14 జంక్షన్ లను లేటెస్ట్ ఫౌంటెన్ లతో గొప్పగా అభివృద్ధి చేస్తే,ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో వాటి పరిస్థితి మూన్నాళ్ళ(ముచ్చటగా మారిపోయిందన్నారు. కొత్తగా మంజూరు చేసి ఏర్పాటు, చేయడం మాట పక్కన పెడితే. ఉన్నవాటికి మరమ్మత్తులు చేయించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ పాలకులకు లేకుండా పోయింది., స్వరాష్ట్రంలో అటు బిఆర్ఎస్ ప్రభుత్వం.ఇటు మాజీ మంత్రి గంగుల కరీంనగరాన్ని హైదరాబాదు తర్వాత రెండవ గొప్ప నగరంగా తీర్చిదిద్దితే గడిచిన 10 నెలల పాలనలో కాంగ్రెస్ చీకటి నగరంగా తీర్చిదిద్దింది మరమ్మత్తులపై అధికారులను ప్రశ్నిస్తే డొంకతిరుగుడు సమాధానాలు చెప్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదు కేంద్రంలో మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిపోయింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచిపోయింది ఇప్పటివరకు అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదన్నారు. ఈ విలేకరుల సమావేశం లో బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్, బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ , బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్ , బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ 55 డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, బిఆర్ ఎస్ పార్టీ 37వ డివిజన్ అధ్యక్షులు ఆరె రవి గౌడ్, 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు నాగుల కిరణ్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, అను మల్ల ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవాస భారతీయులపై ప్రేమ లేని ప్రభుత్వాలు

దేశ సరిహద్దులు దాటి అరబ్ గల్ఫ్ దేశాలలో సేవలందిస్తున్న వలస కార్మికులు భారతదేశానికి అపారమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జించి పెడుతున్నారు. దేశ సరిహద్దుల్లో సేవలందిస్తున్న భారత సైనికుల మాదిరిగా వలస కార్మికులు కూడా దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్లే వారు 95% ఒంటరిగానే వెళుతున్నారు. తక్కువ వేతనం వలన కుటుంబాన్ని వెంట తీసుకెళ్లలేరు. కార్మికులు తమ భార్యా బిడ్డలను, తల్లి దండ్రులను, కుటుంబాన్ని, కన్న ఊరును, దేశాన్ని వదిలి విదేశాల్లో ఒంటరిగా జీవిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా ఎడబాటుతో బాధపడు తున్నారు. బతుకు తెరువు కోసం ఎడారి బాట పట్టిన 15 లక్షల మంది తెలంగాణ గల్ఫ్ వలస కార్మికుల, వారి కుటుంబాలవి దుర్భర జీవితాలు. వలస వెళ్లిన అభాగ్యులు ఎందరో వివిధ కారణాలలో గల్ఫ్ దేశాలలో అసువులు బాస్తున్నారు. ఆరు గల్ఫ్ దేశాలలో 89 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా ఇందులో సగటున రోజుకు పదిహేను మంది ఎన్నారైలు మృత్యువాత పడుతున్నారు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ 2018లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్నారైలు ఎక్కువగా హృదయ సంబంధిత సమస్యల కారణంగా మరణి స్తున్నారు. పగలు ఎండలో.. రాత్రి ఏసీ వాతావరణంలో నివసించడం, శారీరక, మానసిక ఒత్తిడి, జీవన శైలి, నిద్ర లేమి, ఆహారపు అలవాట్లు, స్మార్ట్ ఫోన్ అధిక వినియోగం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం లాంటి కారణాలు ఆకస్మిక మరణాలకు కారణాలని కొందరి అభిప్రాయం. గల్ఫ్ దేశాల్లో భారతీయుల బలవన్మరణాలు పెరుగుతున్నాయి. మానసిక, వ్యక్తిగత సమస్యలు, అప్పులు, కలలు కల్లలవడం, పనిలో ఒత్తిడి, అధమ స్థాయిలో జీవన పరిస్థితులు, సరిఅయిన వేతనాలు లేకపోవడం, భౌతిక దోపిడీ, మోసం, ద్రోహం, ప్రియమైన కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం, ఒంటరితనం, సమస్యలను భావాలను పంచుకోవడానికి ఒక సర్కిల్ లేకపోవడం, వైవాహిక జీవితానికి దూరం, నిరాశ, మద్యానికి బానిస అవడము లాంటి కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2014 నుండి 2019 వరకు ఆరు సంవత్సరాల కాలంలో ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 33,930 మంది ప్రవాస భారతీయులు మృతి చెందారని ప్రభుత్వం 20 నవంబర్ 2019 న లోక్ సభకు తెలిపింది. ఆరేళ్లలో సౌదీ అరేబియా (15,022), యుఏఈ (9,473), కువైట్ (3,580), ఒమాన్ (3,009), ఖతార్ (1,611), బహరేన్ (1,235) మంది ఎన్నారైలు చనిపోయినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. విదేశాలలో ప్రమాదాల్లో మరణించిన భారతీయుల వివరాలను 3 డిసెంబర్ 2021 న ప్రభుత్వం లోక్ సభలో వెల్లడించింది. గత మూడేళ్లలో 63 దేశాలలో 2,384 మంది ఎన్నారైలు ప్రమాదాలలో మృతి చెందారు. సౌదీ అరేబియా (683), యుఏఈ (370), కువైట్ (195), ఒమాన్ (94), ఖతార్ (60), బహరేన్ (44) ఆరు గల్ఫ్ దేశాలలో 1,446 మంది ప్రమాదాలలో మృతి చెందారు. ప్రపంచ వ్యాప్తంగా జరిగిన భారతీయుల ప్రమాద మరణాలలో గల్ఫ్ లోనే 61 శాతం సంభవించాయి. ఇదిలా ఉండగా గత మూడేళ్లలో నేపాల్ (227), ఫిలిప్పీన్స్ (153), మలేసియా (76), సింగపూర్ (55) మంది ప్రమాదాల్లో మృతి చెందారు. విదేశాల్లో 468 ప్రమాద పరిహార కేసులు పెండింగ్ లో ఉన్నాయి. కువైట్ (142), ఒమాన్ (127), సౌదీ అరేబియా (85), ఖతార్ (41), యుఏఈ (24) కేసులు పెండింగ్ లో ఉన్నాయి. విదేశాలలో కోవిడ్ వలన 4,048 మంది ఎన్నారైలు మృతి చెందారని ప్రభుత్వం 3 డిసెంబర్ 2021 న లోక్ సభ కు తెలిపింది. సౌదీ అరేబియా (1,154), యుఏఈ (894), కువైట్ (668), ఒమాన్ (551), బహరేన్ (200), ఖతార్ (109) ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 3,576 మంది కోవిడ్ తో చనిపోయారు. అన్ని దేశాల మొత్తం మరణాలలో పోలిస్తే గల్ఫ్ లోనే 88 శాతం మంది కోవిడ్ తో మృతి చెందారు. 2015 నుండి 2019 వరకు అయిదు సంవత్సరాల కాలంలో 125 దేశాలలో మృతి చెందిన 21,930 మంది మృతదేహాల శవపేటికలను భారత్ కు తెప్పించామని ప్రభుత్వం 5 ఫిబ్రవరి 2020 న లోక్ సభకు తెలిపింది. వీటిలో అత్యధికం గల్ఫ్ దేశాలలో సంభవించడం గమనార్హం. శంషాబాద్ విమానాశ్రయం పోలీస్ స్టేషన్ రికార్డుల ప్రకారం.. ప్రతి సంవత్సరం దాదాపు 200 శవపేటికలు గల్ఫ్ దేశాల నుండి తెలంగాణకు చేరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2 జూన్ 2014 నుండి ఏప్రిల్ 2022 వరకు దాదాపు ఎనిమిదేళ్ల కాలంలో సుమారు 1,600 మంది తెలంగాణ వలస కార్మికుల శవపేటికలు రాష్ట్రానికి చేరుకున్నాయి. శవపేటికల కోసం నెల తరబడి ఎదిరి చూడాల్సి వస్తున్నది. కొందరిని అక్కడే ఖననం చేస్తున్నారు. గల్ఫ్ దేశాల ఆసుపత్రుల మార్చురీ (శవాగారం) లలో వందలాది భారతీయుల మృతదేహాలు దిక్కులేక మగ్గుతున్నాయి. ఇదిలా ఉండగా... మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. ఒక లక్ష చొప్పున ఎక్స్ గ్రేషియా (మృతధన సహాయం) ప్రకటిస్తూ 9 మే 2008 నాడు జీఓ నెం. 266 ను జారీ చేసింది. తర్వాతి కాలంలో గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలతో చనిపోయిన పేద కార్మికులకు కూడా ఆర్థిక సహాయం చేయడం ప్రారంభమైంది. కొంత మందికి ఎక్స్ గ్రేషియా అందింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15 లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రవాస భారతీయుల పాత్ర ముఖ్యంగా... గల్ఫ్ దేశాలలోని వలస కార్మికుల పాత్ర మరువలేనిది. ఇటీవల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుని, ఉత్తర్వులు జారీచేసింది. గల్ఫ్ బాధితులకు ప్రత్యేక ప్రజా వాణి, విజ్ఞప్తుల స్వీకరణ, పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నది. ఎన్నారై పాలసీ (ప్రవాసీ విధానం) ఏర్పాటు చేయాలని, ఆరోగ్య బీమా, జీవిత బీమా, ప్రమాద బీమా, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని గల్ఫ్ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.